AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 235 | ఆదివారం 28, ఏప్రిల్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8, + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# కాంగ్రెస్ బలుపును దించాలి

- మా పథకాలు అమలు చేయకుండా చతికిల పడ్డారు
- ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను కాపాడాం
- అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకొని వెళ్లాం
- నాగర్‌కర్నూలు ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

వార్త 6లో

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు



- పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు
- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు.

వార్త 6లో



## మోసపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

వివరాలు 2లో..

బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు.



## తెలంగాణలో చిత్ర విచిత్ర సంఘటనలు..

వివరాలు 2లో.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు. ఇవాళే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు.



వివరాలు 2లో..

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

- భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం
- తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్య త్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు.



## రఘురాంరెడ్డి భారీ విజయానికి కృషి

కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు

వార్త 2లో



## కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

- మాయమాటలతో అధికారంలోకి వచ్చారు
- అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు

వార్త 2లో



## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే
మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ

2లో

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన మడుపు భూంరెడ్డి

గజ్వేల్, అక్షిత ప్రతినిధి :

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇలాకా గజ్వేల్ లో బీఆర్ఎస్ పార్టీ నేత కాంగ్రెస్ పార్టీలో చేరాడు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడు, తెలంగాణ ఉద్యమకారుడు, హౌసింగ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూంరెడ్డి శనివారం బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా, అతనికి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.





వార్త 2లో

## దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో ఉండాలి..

దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెల్లో ఉండాలని.. రా ముడి పేరు చెప్పి ఓట్లు అడిగే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.



## ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

వార్త 2లో

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

## మాయమాటలతో అధికారంలోకి వచ్చారు

## అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట,అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్థబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# మోసపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

## ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

**నల్లగొండ, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్ల మూకలు ఓ లెక్క కాదన్నారు. నల్లగొండలో పార్టీ నాయకులు కోటిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర నాయక్‌తో కాలిసి బీఆర్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్టాన్ని సాధించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు పాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కార్‌లో పచ్చని పంటలతో కలకలలాడే భూములు బీడుగా మారాయని విమర్శించారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ జీవితంలో నిజాలు మాట్లాడలేదని ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

## ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే

## మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ

**కరీంనగర్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్ ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు. కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే. కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

## భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం

## తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**





విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండ టం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకా రమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు.

# ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ

## మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

## ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర

## మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం

## మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు. కేసీఆర్ 10 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఏం అభివృద్ధి జరిగిందో సమాధానం చెప్పాలన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కూలిపోతే కేసిఆర్ తేలికగా తీసుకున్నారని పిల్లర్లు కూలిన తర్వాత నీటిని ఎలా నింపుతారని ఆయన ప్రశ్నించారు. కేసీఆర్ మేడిగడ్డ ప్రాజెక్టు వద్ద కుర్చీలో కూర్చుని నీటిని నింపుతారా అని కడియం శ్రీహరి ఎద్దేవా చేశారు. హరీష్ రావు రాజీనామా ఓ డ్రామా ఆర్టిస్ట్ అని ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ మాఫీ చేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పిన హరీష్ రావు.. ఇప్పుడు రైతు రుణమాఫీ కాకుండా అనేక అంశాలను చేర్చడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ బ్రతకాలంటే బీజేపీకి ఓట్లు పడకుండా చూడాలని ప్రజలకు సూచించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బలైంది ఎవరు.. కేసీఆర్ ఆదేశాలు లేకుండా ఫోన్ టాపింగ్ జరిగిందా అని కడియం శ్రీహరి ప్రశ్నించారు. మందకృష్ణ మాదిగ పనికిమాలిన ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు.

# దేవుడు గుడిలో.. భక్తి గుండెల్లో ఉండాలి..

## మంత్రి పొన్నం ప్రభాకర్

**మేడిపల్లి, అక్షిత ప్రతినిధి :**

దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెల్లో ఉండాలని.. రాముడి పేరు చెప్పి ఓట్లు అడిగే వారికి ప్రజలే బుద్ధి చెప్పాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం వేములవాడ నియోజకవర్గంలో ని మేడిపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపిస్తే మనందరికీ కొండంత అండగా ఉంటారన్నారు. రాముడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలన్నారు. దేవుడి ఫోటో చూపించి ఓట్లు– అడిగే వారికి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెబుదామన్నారు. మాట తప్పని పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీ మాత్రమే నన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 48 గంటలోనే మహిళలకు ఉచిత బస్సు సదుపా యాన్ని అమలు చేశామని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోపే ఆరు హామీల్లో 5 హామీలను ఇప్పటికే అమలు చేస్తున్నామన్నారు. పార్లమెంట్– ఎన్నికలు పూర్తయిన తరువాత నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామన్నారు.

# కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు భారీ షాక్

## బిఆర్ఎస్‌ను వీడిన కోనేరు కుటుంబం

## కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని బ్రదర్స్

**భద్రాద్రి కొత్తగూడెం, అక్షిత ప్రతినిధి :**

లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన క్రమంలో ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా.. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని పనిచేసిన విషయం తెలిసిందే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో కోనేరు చిన్ని చేరారు. అయితే బీఆర్ఎస్‌లో చేరే ముందు కీలక పదవులు ఇస్తానని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి పదవులు ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీపై కోనేరు చిన్ని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఆ పార్టీని కోనేరు బ్రదర్స్ వీడారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కృషి

## కార్యకర్తలకు ఖమ్మం మంత్రుల పిలుపు

## పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశం

## పాల్గొన్న మంత్రులు పొంగులేటి, తుమ్మల

## పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మధ్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు క్లళెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, పాల్గొన్నారు.

# తెలంగాణలో చిత్రవిచిత్ర సంఘటనలు..

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్నారు. ఇవాళే ఎక్స్ ఖాతా తెరిచిన కేసీఆర్.. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను ప్రస్తావిస్తూ ట్వీట్లు చేస్తున్నారు. మహబూబ్ నగర్ పర్యటనలో ఉన్న కేసీఆర్ కరెంట్ కోతలపై ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో చాలా చిత్రవిచిత్రమైన సంఘటనలు జరుగుతు న్నాయి. నేను గంట క్రితం మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలతో కలిసి మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంటు పోయింది. ప్రతి రోజు ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రి కరెంటు పోవడం లేదని ఊదరగొడుతున్నారు. నాతోపాటు ఉన్న మాజీ ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతున్నదని ఈ సందర్భంగా నాకు చెప్పారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ పరిపాలనా వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శన ం ఏముంటుంది? రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలి అని కేసీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కాపాడుకుంటుంది ..మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్, అక్షిత బ్యూరో:



34 వ డివిజన్ లో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ నియామకాల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఈ విధంగా నరేందర్ మాట్లాడుతు పార్టీ కార్యకర్తలు ఎవరు బయపడకండి పార్టీ ప్రతి కష్టంలో మీకు తోడు వుంటదనీ, అంతేకాకుండా ఎవరి మీద కేసులు పెట్టిన పార్టీ ప్రత్యేకంగా లీగల్ సెల్ ఏర్పాటు చేసిందనీ మొత్తం పార్టీ నే చూసుకుంటదనీ మీరు ధైర్యంగా వుండండనీ తాను పార్టీ వున్నదనీ,ఈ ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు గట్టిగ కష్టపడి అభ్యర్థి ని గెలిపించుకుందామని నరేందర్ పేర్కొన్నారు, తదాన ంతరం బూత్ కమిటీని నియమించారు. ఈ కార్యక్రమం లో డివిజన్ కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, నామాని రాజ్ కుమార్, కలకొండ అభినాష్,గోగుల ఇందిరా, విద్యాసాగర్, వేణు రెడ్డి కృష్ణ, నూతన్, రమ, శ్రీలత, యాదలక్ష్మి, పుష్ప, సంతోష్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసిన బీఆర్ఎస్ నాయకులు



వరంగల్, అక్షిత బ్యూరో:

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయం లో జెండా ఎగురవేసిన మాజీ ఎమ్మెల్యే లు వినయ్ భాస్కర్, నన్నపునేని నరేందర్, మండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్,బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు..

## ట్రాఫిక్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు అందజేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి చలువ కళ్ల అద్దాలు ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అందజేశారు.రోజురోజుకు పెరుగుతు న్న ఎండ తీవ్రత దృష్టిలో పెట్టుకొని హైదరాబాదు కు చెందిన వైపిసి హాస్పిటల్ డాక్టర్ యాకుబ్ పాషా షేక్ వితరణ గా అందజేసిన చలువ అద్దాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేశారు.మండుతున్న ఎండలో డ్యూటీ చేస్తున్న ట్రాఫిక్ సిబ్బంది ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా కూలింగ్? గ్లాసెస్? ఉపయోగించుకోవాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు ట్రాఫిక్ సీఐ మోహన్ బాబు ఎస్సైలు రవి సాగర్ పాటు ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు సెలవులొచ్చాయ్... పెద్దలూ జాగ్రత్త

- ఇళ్ళకు చేరుకున్న పిల్లలు
- సరదా, చల్లదనం కోసం ఈతకు వెళ్ళే అవకాశం
- చెరువులు, బావులు కుంటలు, స్విమ్మింగ్ పూల్స్ ఏదైనా ప్రమాదమే
- నిరంతరం పర్యవేక్షణ ఉండేలా చూసుకోవాలి
- పెద్దల సమక్షంలో ఈత నేర్పించడం ఉత్తమం

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడంతో బడులు మూతబడి పిల్లలు ఇళ్ళకు చేరారు. జూన్ 11 వరకు 49 రోజుల పాటు విద్యార్థులకు సెలవులు తిరిగి జూన్ 12న బడులు తెరుచుకుంటాయి.వేసవి సెలవుల్లో పిల్లలు సరదాగా స్నేహితులతో కలిసి చల్లదనం కోసం చెరువులు, బావులు,నీటి కుంటలు, స్విమ్మింగ్ పూల్ ల వద్దకు ఈతకు వెళ్ళే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ పరిస్థితి గ్రామీణ ప్రాంతాల్లో అధికంగా ఉంటుంది.ఈత రాని పిల్లలు ఈత నేర్చు కోవడం కోసం వెళ్తుంటారు.ఒక్కోసారి పిల్లలు ప్రమాదవశాత్తు



నీటిలో మునిగిపోయి,ప్రాణాలు కోల్పో తుంటారు.దీనిని దృష్టిలో ఉంచుకుని పిల్లల తల్లిదండ్రులను అక్షిత జాతీయ దినపత్రిక ముందుగానే అప్రమత్తం చేస్తోంది. పెద్దలు వెంట లేకుండా పిల్లలను ఎక్కడికి ఒంటరిగా పంపించకండి.ముఖ్యంగా పారే నది, కాలువలు, పరద కాలువలు, నీటి కుంటలు, చెరువులు, బావుల వద్దకు వెళ్ల కుండా జాగ్రత్తలు తీసుకోండి.ఒకవేళ పిల్లలకు ఈత నేర్పించాలనుకుంటే పెద్దల సమక్షంలో ప్రయత్నం చేయడం ఉత్తమం కొందరు పిల్లలు సరదా కోసమని ఇంట్లో చెప్పకుండానే వెళుతుంటారు. అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండి, ఈ వేసవిలో తగు జాగ్రత్తలు తీసుకోండి. గతంలో చోటు చేసుకున్న సంఘటనలను యాదిలో పెట్టుకుని ముందస్తు జాగ్రత్తలు పాటించండి.వేసవి వచ్చిందంటే చాలు పట్టణాల్లో ఉన్న ఈత కొలనులు పిల్లల కేరింతలతో మహా బిజీగా ఉంటాయి. ముఖ్యంగా పిల్లలు కూల్ కూల్ గా కొలను ల్లో ఈత కొట్టేందుకు ఉరకలు వేస్తారు.పిల్లలు ఉత్సాహాన్ని కాదనలేని పెద్దలు వారిని కొలనులో జలకాలాటలకు అనుమతి ఇస్తారు. అయితే స్విమ్మిగ్ పూల్స్ కి ఈత కొట్టేందుకు పిల్లలను అనుమతించే ముందు కొన్ని అంశాలను ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. స్విమ్మింగ్ పూల్లో అడుగు భాగం స్పష్టంగా కనిపించే వాటినే ఎంచుకోండి, పేరెంట్స్ అప్రమత్తంగా లేకుంటే అనర్థాలు జరిగే ప్రమాదం ఉంది. తస్మాత్ జాగ్రత్త...!

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసి పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు అడగాలి

- బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా



నాంపల్లి, అక్షిత న్యూస్:

భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ బూర నర్సయ్య గౌడ్ గెలుపు కొరకు మండలంలోని టిపి గౌరారం గ్రామంలో బూత్ అధ్యక్షులు నెల్లికంటి రాము ఆధ్వర్యంలో 100 రోజుల పని వద్ద పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దాచేపల్లి నరసింహ మాట్లాడుతూ ముఖ్యంగా మహిళల నుండి యువకుల నుండి గ్రామంలో అపూర్వ స్పందన ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కి చేసిన సేవలను మహిళలు యువకులు రైతులు మెచ్చుకున్నారన్నారు.అదేవిదంగా తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డ చందముగా ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధపు హామీలు రైతులకు చేస్తానన్న రైతు రుణమాఫీ పై తీవ్రంగా మండిపడ్డారు.ప్రతి మహిళకు భరోసగా 2500 రూపాయలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇస్తానని మోసం చేసింది.వృద్ధులకు వికలాంగులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెంచుతానన్న పింఛనులు తుంగలో తొక్కి పాలన కొనసాగిస్తున్నారని అన్నారు.పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి స్థానిక నాయకత్వం ఏ మొహం పెట్టుకొని ప్రజలను ఓట్లు అడుగుతారని గ్రామ ప్రజలకు వివరించాడు.ఈ కార్యక్రమంలో చిరుమామిళ్ల గిరిబాబు, ప్రధాన కార్యదర్శి మంటిపల్లి శ్రీశైలం, యువమోర్చ అధ్యక్షులు నాంపల్లి సతీష్, దళిత మోర్చా అధ్యక్షులు అమానురి విష్ణు,కర్నాటి సాంబశివ, కమిశెట్టి వెంకటేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం

-ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, వై.విక్రమ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్ లోని మొదటి అంతస్తు లో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్ ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారం భించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవస రమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మ ం జిల్లా లోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందుకోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్ ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీ నాయుడు యూనివర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదిత రులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8886661866, 8886861866 నెంబర్ ని సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

# నా ఆరాటం పోరాటం జిల్లా ప్రజల గురించే

-నేనేంటో ఖమ్మం జిల్లా ప్రజలకు తెలుసు

-బతికినంత కాలం జిల్లా ప్రజలతోనే

-ఈ మట్టి వాసన తెలిసినోడిని

-బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను.ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను.వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను.నా తల్లి పుట్టిన వూరు కొక్కిరేణి గ్రామం.నా గొంతిలో ప్రాణం ఉన్నంత కాలం నా ప్రజలతోనే వారి మధ్యలోనే ఉంటా.ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కోట్లాడి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు.గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు ప్రాజెక్టులు నిధులు అనేక సమస్యల పైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు. నా జీవితం తెరిచిన పుస్తకం అని ఎప్పుడూ 24 గంటలు మా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయని అన్నారు.పార్టీలకతీతంగా ప్రజా సేవచేస్తున్నానని తెలిపారు .ఎవరు ఏ పని మీద ఆఫీసుకు వచ్చిన ఢిల్లీ వచ్చిన అందర్నీ కలుపుకొని వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఎక్కడికి వెళ్లినా ఆరాటం నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు.ఆ రెండు పార్టీల ఎంపీలు ఏనాడు తెలంగాణ గురించి గానీ జిల్లా ప్రజల సమస్యల గురించి గానీ పార్లమెంట్ లో మాట్లాడలేదని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి వెనక తన కృషి ఎంతో ఉందని తెలిపారు. రైల్వేలైన్లు అండర్ వాసులు జాతీయ రహదారులు రైల్వేస్టేషన్ అభివృద్ధి సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందని చెప్పారు.కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులను తీసుకువచ్చి జిల్లాలో అభివృద్ధికి ఖర్చు చేశానని చెప్పారు.కేంద్రం పై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు.తన తల్లిది తిరుమలాయపాలెం మండలం కొక్కిరేణి గ్రామమని 10వ తరగతి వరకు పాల్వంచ లో ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తు చేశారు.ఇక్కడి ప్రజలతో నాకు రాజకీయాల్లోకి రాకముందు నుంచే అను బంధం ఉందని సంపాదించిన దానిలో తన కన్నబిడ్డలకు పెట్టుకున్నట్లే జిల్లా ప్రజలకు కూడా పెట్టుకున్నానని చెప్పారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు.తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. కరోన సమయంలో 5 జిల్లాల్లో శానిటైజర్ మాస్కులు భారీగా పంపిణీ చేయడం జరిగిందని మంచినీటి ఎద్దడిని ఎదు ర్కొన్న గ్రామాలకు ట్యాంకర్లు పంపి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని గుర్తు చేశారు.ఏ సమస్య వచ్చినా నా ఇంటి సమస్య గా భావించి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు.నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు.తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ జిల్లా ఎల్లలు జిల్లా నైసర్గిక స్వరూపం జిల్లా సమస్యలు తెలియనటువంటి వ్యక్తులు పోటీలో ఉన్నారని అన్నారు. జిల్లా గురించి ప్రజా సమస్యల గురించి నిత్యం ప్రజల మధ్య ఉండే నామను గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధి స్తుందని అన్నారు.జిల్లా చరిత్ర తెలియని వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.జిల్లా అభివృద్ధితో ఎటువంటి సంబంధం లేనివ్య క్తులను తిప్పికొట్టాలని అన్నారు. టూరిస్టుల్లా వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దని అన్నారు . ఏడు నియోజకవర్గాల ప్రజలు నామను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అందరివాడైన నామ జీవితం తెరిచిన పుస్తకమని అజాత శత్రువు అని ఆయనకు ఓటు వేసి పార్లమెంటుకు పంపాల న్నారు.కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించా లన్న నామ ను మంచి మెజార్టీతో గెలిపించాలని మధు చెప్పారు.మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనాఉందన్నారు. ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు.ఈ నెల 29 ,30 తేదీల్లో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ 60 ఏళ్ల పాటు ప్రజల్ని గోస పెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు.ఈ సమయంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు విలేఖర్ల సమా వేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ఉప్పల వెంకట రమణ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# ప్రజాస్వామ్యం అపహాస్యం!




గుజరాత్ రాష్ట్రం సూరత్ లోక్‌సభా స్థానంలో బిజెపి అభ్యర్థి ఏకగ్రీవ ఎన్నిక అనేకమందికి ఎన్నో సందేహాలతోపాటు భారత ప్రజాస్వామ్యంపై పలువురికి విశ్వాసం సన్నగిల్లే స్థితికి కారణమవుతుంది. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్యంగా పేరొందిన దేశానికి ఇది ఒక మచ్చగా మిగిలిపోతుంది. కాంగ్రెస్ అభ్యర్థిని ప్రతిపాదించినవారి సంతకాలు ఫోర్జరీ చెయ్యబడ్డాయని, అందువల్ల ఆయన నామినేషన్ తిరస్కరిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. డమ్మీ అభ్యర్థిని కూడా అలాంటి కారణాలతోనే తిరస్కరించారు. దాంతో కాంగ్రెస్ తరఫున పోటీ లేకుండా పోయింది. ఇక మిగిలిన అర డజను మంది ఇండిపెండెంట్లు కూడా క్యూ కట్టి ఉపసంహరించుకోవడంతో బిజెపి అభ్యర్థి పోటీ లేకుండా గెలుపొందినట్టు అధికారులు ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి ఫోన్లు స్విచాఫ్ చేసి ఆచూకీ కూడా లేకుండా పోవడం.. ఇదంతా వింటేనే ఎంత ప్రహసనంగా అనిపిస్తుందో కదా! ఈ తతంగం ఏదో దానంతటదే జరిగిపోయింది అనుకునేంత అమాయకులెవరూ లేరు.

ఇదో పెద్ద కుట్ర అనే అభిప్రాయం ఎల్లెడలా వుంది. ఒకప్పుడు లోక్‌సభ, శాసనసభల సాధారణ ఎన్నికల్లో ఏకగ్రీవాలుండేవి కానీ ఇటీవలి దశాబ్దాల్లో అది లేదు. మన రాష్ట్రంలోనూ వివిధ సందర్భాల్లో సర్పంచ్, ఎంపిటిసి స్థానాలు పెద్ద సంఖ్యలోనే ఏకగ్రీవం అవుతుంటాయి కానీ అలా అయ్యే జెడ్‌పిటిసిలు అత్యల్పమే! అలాంటిది అంతకు 20–30 రెట్లు పెద్దదిగా ఉండే లోక్‌సభ స్థానంలో ఏకగ్రీవం ఎలా సాధ్యమైందో! కనుక ఇప్పుడు సూరత్‌లో జరిగింది ప్రజాస్వామ్యం ఖూనీ! ఎన్నికలే జరగకుండా అభ్యర్థి గెలిచినట్టు ప్రకటించడం వల్ల తమ ప్రజాస్వామిక హక్కును కోల్పోయిన ఆ నియోజకవర్గ ఓటర్లకు 'ఏకగ్రీవం' వెనకనున్న వాస్తవాలు తెలియాలి. తెలుసుకోవడం వారి హక్కు. ఆ స్థానాన్ని పోటీ లేదన్నపేరిట కొల్లగొట్టుకున్న అధికార బిజెపిదే ఆ బాధ్యత. ప్రపంచం నివ్వెరపోయేలా మతమారణ హోమం సాగిన గుజరాత్‌లో ఇలాంటివి చిన్నవేనని కొందరు అనుకోవచ్చు కానీ ప్రజాస్వామిక దేశంలో ఇది చాలా తీవ్రమైన విషయం!

గడచిన పదేళ్లలో ఆయా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలవారు మెజార్టీ స్థానాల్లో గెలుపొందినా ప్రలోభాలు, ఒత్తిళ్లతో వారిని ఫిరాయింపజేసి కమలం పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకోవడం తెలిసిందే! గవర్నర్లను వాడుకోవడం, ఇడి, ఐటి, సిబిఐలను ఉసిగొల్పడం మోడీ షా ద్వయానికి మరో తరహా ఆయుధాలు. కర్ణాటక, గోవా, మహారాష్ట్ర.. ఇలా ఎన్నో రాష్ట్రాల్లో ఇదే తంతు. ఇటీవల చండీగఢ్ కార్పొరేషన్ మేయర్ ఎన్నికలో కమలనాథుల మోసం సాక్షాత్తూ భారత సర్వోన్నత న్యాయస్థానం ధర్మాసనం ఎదుటే బట్టబయలయ్యింది. దాంతో మేయర్ ఎన్నికను రద్దు చేసి తిరిగి జరపాలని ఆదేశించింది. మరి సూరత్‌లో పరివార్ శక్తులు ఏ ఎత్తుగడలు వేశారు, ఎవరిని ఎలా మేనేజ్ చేశారో అందుకు ఎవరిని ఎలా ఉపయోగించారో! కాంగ్రెస్ అభ్యర్థి, డమ్మీ అభ్యర్థి నామినేషన్లను ఏ విధంగా డిస్‌క్వాలిఫై చేశారో, అందులో ఉన్నతాధికారుల పాత్ర ఏమిటీ అన్నది వెలికి రావలసివుంది. అసలు ఒక్కరు కూడా మిగలకుండా అందరు ఇండిపెండెంట్లూ ఎందుకు ఉపసంహరించుకున్నారో ఆ చిదంబర రహస్యమూ తెలియాలి. మొత్తమ్మీద సూరత్ లోక్‌సభ నియోజకవర్గ ప్రజలు తమ ప్రతినిధిని ఎన్నుకునే అవకాశం కోల్పోవడం బాధాకరం.

నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చినప్పటినుండీ రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేయడం, వాటిని పరివార్ శక్తులతో నింపేయడం జరుగుతోంది. రాజ్యాంగ మౌలికాంశాలైన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, సామాజిక న్యాయం, సార్వభౌమత్వం, ఫెడరలిజాన్ని ధ్వంసం చేయడానికి బిజెపి- ఆర్‌ఎస్‌ఎస్ నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. ఒకే దేశం- ఒకే ఎన్నిక, అధ్యక్ష తరహా పాలనను తీసుకురావాలనీ చూస్తున్నారు. ఎన్నికలను ఓ ప్రహసనంగా మార్చడమూ అందులో భాగమే! ఈ కుట్రలను ప్రతిఘటించడం ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్యం. నేడున్న కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనను అంతమొందించి, లౌకిక ప్రత్యామ్నాయ ప్రభుత్వ ఏర్పాటుకు సహకరించడమే మార్గం.

# టయోటా నుంచి టి గ్లోస్





**బెంగళూరు :**

టయోటా కొత్తగా కార్ కేర్ బ్రాండ్ 'టి గ్లోస్'ను ఆవిష్కరించినట్లు ప్రకటించింది. ఈ బ్రాండ్ క్రింద వాహనం రూపాన్ని లోపల, వెలుపల మెరుగుపరచడానికి క్యూరేటెడ్ సేవలను అందిస్తుందని తెలిపింది. దేశంలోని వినియోగదారులలో అధిక నాణ్యత, విశ్వసనీయమైన కార్ డిటైలింగ్ సేవలకు వేగంగా పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో మే ఒక్కటో తేది నుంచి దీన్ని అందుబాటులోకి తేనున్నట్లు పేర్కొంది. కస్టమర్‌లు తమ కారుకు ఇంటీరియర్ ఎన్‌రిచ్‌మెంట్, ఎక్స్‌టీరియర్ బ్యూటిఫికేషన్‌సమగ్ర సేవలను పొందవచ్చుని తెలిపింది.

# రుణాలు అందుకోవడంలో సవాళ్లు

### 47 శాతం మంది మహిళ పారిశ్రాకవేత్తల వెల్లడి

న్యూఢిల్లీ : తమ కుటుంబమే అతిపెద్ద ప్రేరణ అని 78 శాతం మహిళ పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడినట్లు టైడ్ అధ్యయనంలో తేలింది. భారత్ ఉమెన్ యాస్పిరేషన్ ఇండెక్స్ నివేదిక పేరుతో 18–55 ఏళ్ల వయస్సు గల 1200 మంది యాజమానులను సర్వే చేసింది. ఈ రిపోర్ట్ ప్రకారం.. ద్వితీయ, తృతీయ శ్రేణీ నగరాల్లోని 80 శాతం మంది మహిళలు వ్యాపారానికి డిజిటల్ అక్షరాస్యత తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. రుణాలను అందుకోవడంలో 47 శాతం మంది సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. మహిళ పారిశ్రామికవేత్తలకు మద్దతును ఇవ్వడానికి తాము టైడ్ ఉమెన్ ఇన్ బిజినెస్ ఎంసెంబుల్ (టిడబ్ల్యుఐబిఇ)ని ఏర్పాటు చేశామని టైడ్ గ్లోబల్ సిఇఒ ఆలివర్ ప్రిల్ తెలిపారు. 2027 నాటికి ఏడు లక్షల మంది మహిళ చిన్న వ్యాపార యాజమానులకు మద్దతును ఇవ్వాలని నిర్దేశించుకున్నామన్నారు.



# బలవంతం చేస్తే వాట్సాప్ సేవలు బంద్..!

**వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించలేం**

**4(2) సెక్షన్ రాజ్యాంగ విరుద్ధం**

**ఢిల్లీ హైకోర్టుకు మెటా వెల్లడి**

**న్యూఢిల్లీ :**

వినియోగదారుల గోప్యతకు భంగం కలిగించలేమని వాట్సాప్ యాప్ మాతృసంస్థ మెటా స్పష్టం చేసింది. మోడీ సర్కార్ 2021లో తీసుకువచ్చిన ఐటి నిబంధనలను సవాల్ చేస్తూ వాట్సాప్, మెటా కంపెనీలు గతంలో పిటిషన్లు దాఖలు చేశాయి. ఆయా పిటిషన్లపై గురువారం ఢిల్లీ కోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరీపై మెటా ధీటుగా సమాధానం చెప్పింది. మెసేజ్‌ల ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ విషయంలో బలవంతం చేస్తే భారత్‌ను వీడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. వినియోగదారుల సమాచారానికి గోప్యత లేకుండా కేంద్ర ఐటి శాఖ ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్ పేరిట మార్గదర్శకాలను జారీ చేసిందని తెలిపింది.కొత్త ఐటి నిబంధనలు–2021లోని 4(2) సెక్షన్ ప్రకారం.. సోషల్ మీడియాలో ఏదైనా మెసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది.. ఎవరు ఎవరికి పంపారనే వివరాలు ప్రభుత్వం అడిగిన సమయంలో ఇవ్వాల్సి ఉంటుంది. భారత ప్రభుత్వ వైఖరిని వాట్సాప్ కంపెనీ సవాలు చేస్తోంది. ఎండ్ టు ఎండ్ ఎన్‌క్రిప్షన్ కుదరదని స్పష్టం చేసింది.

ప్రభుత్వం ఏ సమాచారం కోరుతుందో ముందుగానే తెలియదని.. కోరిన సమయంలో డీక్రిప్ట్ చేయడానికి కోట్లాది సందేశాలను ఏళ్ల తరబడిగా భద్రపర్చాల్సి ఉంటుందని కోర్టుకు తెలిపింది. "ఈ 4(2) సెక్షన్ నిబంధన వ్యక్తుల గోప్యతకు వ్యతిరేకం. రాజ్యాంగ విరుద్ధం. సామాజిక మాధ్యమ సంస్థలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే దీన్ని ప్రవేశపెట్టారు. దీని వల్ల మేం కోట్లాది మెసేజ్‌లను కొన్నేళ్ల పాటు భద్రపర్చాల్సి ఉంటుంది. ఇలాంటి నిబంధన ప్రపంచంలో ఎక్కడా లేదు" అని వాట్సప్ తరఫు న్యాయవాదులు వాధించారు.ప్రస్తుతం ఇలాంటి చట్టం మరే దేశంలోనైనా అమలులో ఉందా? అన్న ప్రశ్నకు బ్రెజిల్ లాంటి దేశాల్లో సైతం ఈ రూల్స్ లేవని మెటా తరఫున న్యాయవాదులు తెలిపారు. ఎన్‌క్రిప్షన్ ఫీచర్ విషయంలో రాజీ పడితే భారత రాజ్యాంగం ప్రకారం వినియోగదారుల గోప్యతా హక్కులను ఉల్లంఘించినట్లు అవుతుందని వాధించింది. గోప్యత అనేది ప్రాథమిక హక్కు అని వాట్సాప్ నమ్ముతుందని, బలమైన ఎన్‌క్రిప్షన్ స్టాండర్స్‌తో ఆ హక్కులను కాపాడటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. వాట్సాప్ ఇతర దేశాలలో కూడా ఇలాంటి డిమాండ్లను ఎదుర్కొంది. కానీ ఎన్క్రిప్షన్ పట్ల కంపెనీ వైఖరిపై స్థిరంగా ఉంది. వినియోగదారుల నమ్మకాన్ని కాపాడుకోవడానికి, అనధికారిక యాక్సెస్ నుంచి సెన్సిటివ్ ఇన్‌ఫర్మేషన్‌ను రక్షించడానికి ఎన్‌క్రిప్షన్ స్టాండర్డ్స్



కీలకమని భావిస్తోంది. వాస్తవానికి వాట్సాప్ బాగా గుర్తింపు పొందడానికి సెక్యూరిటీనే ప్రధాన కారణం. ఈ నేపథ్యంలోనే తమ వేదికలో మెసేజ్‌లకు ఉన్న ఎన్‌క్రిప్షన్ విధానాన్ని తొలగించాలని చెబితే తాము భారత్ నుంచి తాము వెళ్లిపోతామని.. సేవలను నిలిపివేస్తామని వెల్లడించింది. దీనిపై వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 14వ తేదీకి వాయిదా వేసింది.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

# ఐపిఒకు స్విగ్గీ ..!




**న్యూఢిల్లీ :**

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఇందుకోసం తాజాగా సెబీకి ముసాయిదా పత్రాలు సమర్పించిందని సమాచారం. ఇందుకోసం కాన్ఫిడెన్షియల్ మార్గాన్ని స్విగ్గీ ఎంచుకోవడం ద్వారా ఆ సంస్థ ఐపిఒకు సంబంధించిన వివరాలేవీ బయటికి రావు. దీనికి సెబీ అనుమతిస్తే 18 నెలల్లో ఎప్పుడైనా ఐపిఒకు రావడానికి వీలుంది. ఈ ఇష్యూ ద్వారా రూ.10,400 కోట్ల వరకు సమీకరించాలని స్విగ్గీ భావిస్తోందని సమాచారం.

# ఇబ్బడిమబ్బడిగా క్రెడిట్ కార్డుల వాడకం

న్యూఢిల్లీ : క్రెడిట్ కార్డు వ్యయాలు రికార్డ్ స్థాయిలో పెరిగాయి. 2024 మార్చిలో తొలిసారి ఆన్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల ఖర్చులు రూ.1,04,081 కోట్ల మార్క్‌ను అధిగమించాయి. 2024 ఫిబ్రవరిలోని రూ.94,774 కోట్లతో పోలిస్తే 10 శాతం పెరగ్గా.. 2023 మార్చిలో నమోదైన రూ.86,390 కోట్ల వ్యయాలతో పోలిస్తే ఏకంగా 20 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. చిన్న కొనుగోళ్లకూ క్రెడిట్ కార్డులను వినియోగిస్తుండటంతో వీటి పరిమాణం గణనీయంగా పెరిగింది. దీంతో ఆన్‌లైన్‌లోనూ కొనుగోళ్లు రికార్డ్ స్థాయిలకు చేరుతున్నాయి. దేశంలో క్రెడిట్ కార్డుల సంఖ్య 10.2 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే దాదాపు 20 శాతం పెరిగింది.క్రెడిట్ కార్డులతో ఆఫ్‌లైన్‌లో జరిగే పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) లావాదేవీలూ భారీగానే పెరిగాయి. 2023 మార్చిలో రూ.50,920 కోట్లుగా ఉన్న ఆఫ్‌లైన్‌లో క్రెడిట్ కార్డుల వ్యయాలు.. గడిచిన నెలలో19 శాతం పెరిగి రూ.60,378 కోట్లకు చేరాయి. మొత్తంగా క్రెడిట్ కార్డ్ లావాదేవీలు 20 శాతం పెరిగి రూ.1,64,586 కోట్లకు చేరాయి. క్రెడిట్ కార్డుల జారీలో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ 20.2 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానంలో ఎస్‌బిఐ 18.5 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 16.6 శాతం, యాక్సిస్ బ్యాంక్ 14 శాతం, కొటాక్ మహీంద్రా బ్యాంక్ 5.8 శాతం చొప్పున వాటాలు కలిగి ఉన్నాయి. క్రెడిట్ కార్డులు జారీ చేస్తున్న టాప్ 10 బ్యాంకులే మొత్తం 90 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉన్నాయి.

## ఈ వి ఎం యంత్రాల పనితీరుపై అవగాహన అవసరం: ఏ ఆర్ ఓ/ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఎలక్ట్రాన్ ఓటింగ్ మిషన్ (ఈ వి ఎం)యంత్రాల పనితీరు పై అవగాహన అవసరం అని ఏ ఆర్ ఓ/ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. 15-వరంగల్ లోక్ సభ ఎన్నికల నిర్వహణ నేపద్యం లో వరంగల్ (తూర్పు)నియోజకవర్గ పరిధి లోని సెక్టోరల్ అధికారులకు బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో శనివారం ఏర్పాటు చేసిన ఈ వి ఎంల శిక్షణ కార్యక్రమానికి ఏ ఆర్ ఓ ముఖ్య అతిధిగా హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనీలు నమూనా ఈవీఎం లు బ్యాలెట్ యూనిట్ (బి యు)లు వి వి ప్యాట్ లద్వారా అవగాహన కలిగిస్తూ అభ్యర్థులు సంఖ్యను దృష్టి లో ఉంచుకొని బ్యాలెట్ యూనిట్ లను అనుసంధానించడం బి యు నుండి వివి ప్యాట్ లకు అనుసంధించే క్రమంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ఏఆర్ఓ మాట్లాడుతూ సెక్టొరల్ అధికారులు నియోజక వర్గం లో క్షేత్రస్థాయిలో పర్యటించి వారి పరిధిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఉన్న మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాల్సిన సౌకర్యాలను గుర్తించాలని, పోలింగ్ కేంద్రాల్లో ర్యాంపుల ఏర్పాటు ఓటర్లకు నీడ సౌకర్యం త్రాగు నీరు వరుస క్రమం లో ఓటు వేయడానికి వీలుగా క్యు లైన్లు టాయిలెట్ ల ఏర్పాటు ఉండేలా చూడాలని, పర్యవేక్షణ కోసం నోడల్ అధికారి రవికుమార్ ను నియమించడం జరిగిందని వారి సేవలు వినియోగించుకోవాలని అన్నారు. పోలింగ్ సంబంధిత మెటీరియల్ ను మెటీరియల్ నోడల్ అధికారి నుండి పొందాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసూర్ రషీద్, కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్ సెక్రటరీ విజయలక్ష్మి తహసిల్దార్లు ఇక్బాల్ నాగేశ్వరరావు మాస్టర్ ట్రైనింగ్ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో కోమటిరెడ్డి బ్రదర్స్ ను విమర్శించే స్థాయి నీకు లేదు

**- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సాల్వేర్ ప్రవీణ్ కుమార్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



జగదీశ్వర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో కోమటిరెడ్డి బ్రదర్స్ ను విమర్శించే స్థాయి నీది కాదని యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు సాల్వేర్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో తన మంత్రి పదవిని సైతం వదులుకొని నిరాహార దీక్ష చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ విమర్శించే స్థాయి నీకు లేదన్నారు.పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాను ఏమి అభివృద్ధి చేశావు అన్నారు.ఉమ్మడి జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించుకోలేని అసమర్థ మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ దగ్గర నీవు ఏమి చేసేవాడివో మీ సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారు. 10, సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీవల్ల ఒరిగిందేమీ లేదని నీవల్లనే చాలామంది ఓడిపోయామని మీ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే లంతా బాహాటంగానే విమర్శిస్తున్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా యాదాద్రి పవర్ ప్లాంట్ లో జరిగిన అవినీతిపై అతి త్వరలో జైలుకు వెళ్ళబోవాల్సి వస్తుందని జగదీష్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ పై రాద్ధాంతం చేస్తున్నారు. మానవత్వానికి మంచి పేరు అయినా మా కోమటిరెడ్డి బ్రదర్స్ పై మరోసారి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలమంతా నీకు సరైన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ని రాజకీయ పబ్బం గడపడానికే బ్రదర్స్ పై విమర్శలు చేస్తున్నవన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ఊరుకుంటే మంచిదని అన్నారు. లేనిపక్షంలో మా యూత్ కాంగ్రెస్ నాయకులమంతా ని అంతు చూస్తామని హెచ్చరించారు.

## విశ్వకర్మ జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**



విశ్వకర్మ జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నికను యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వబ్రాహ్మణ,విశ్వకర్మ జర్నలిస్టు అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సంఘ సమావేశం శనివారం పట్టణంలో ని విశ్వకర్మ మ్యారేజ్ బ్యూరో కార్యాలయంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్ ఎన్ చారి, అధ్యక్షులుగా సొల్లేటి గోవర్ధన చారి, ఉపాధ్యక్షులుగా కూరెళ్ళ మల్లేశం చారి, డిగోజు నాగ చారి, శ్రీపాద సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి పాలపర్తి లక్ష్మీనారాయణ చారి, ప్రచార కార్యదర్శి చౌడోజు రామాచారి, సహా య కార్యదర్శి, వీరవల్లి రమేష్ చారి,కురెళ్ళశ్రీనివాస్ చారి,కోశాధికారిగా కట్కమోజు. నరసింహ చారి,కార్యదర్శిలుగానల్ల నాగుల గణేష్ చారి, కందోజు నరసింహాచారిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ విశ్వకర్మ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు.

## కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లిలో ఘనంగా స్వర్ణోత్సవ వేడుకలు

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

దేశంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేసి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం నాడు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కేవీకే లో స్వర్ణోత్సవ వేడుకలు జరిపినట్లు కేవీకే ఇన్చార్జ్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రాలు ఎప్పటికప్పుడు రైతులకు శిక్షణ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, రైతు సదస్సు వంటివి ఏర్పాటు చేయడం వలన రైతులకు ఎన్నో కొత్త సంకేత విషయాలు తెలియడమే కాకుండా వాటిని ఉపయోగించం వల్ల నాణ్యమైన దిగుబడులను పొందగలిగారు. ముందు ముందు కూడా రైతులకోసం మరిన్ని కార్యక్రమాలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్వర్ణ జ్యోతిలో ర్యాలీ గా ప్రారంభించడం జరిగింది. ఈ జ్యోతి ర్యాలీ ఏడాది పాటు దేశం మొత్తం తిరగనుంది. ఈ క్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు, ఆఫీసు సిబ్బంది మరియు 40 మంది రైతులు పాల్గొన్నారు.



# భువనగిరి ఎంపీ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించండి...

### క్యామ మల్లేశాన్ని భారీ మెజార్టీతో గెలిపించండి... జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి....





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం విజయాన్ని కాంక్షిస్తూ కెసిఆర్ ఆదేశానుసారం మల్లేశాన్ని గెలిపించాలనే లక్ష్యంతో తనదైన స్టైల్ లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి జనగామ జిల్లాలోని తరిగొప్పుల మండలంలో సుడిగాలి పర్యటనచేపట్టి క్యామ మల్లేశాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు కార్యకర్తల్లో ఉత్సాహన్ని నింపడానికి ఉదయం 7 గంటలకే తరిగొప్పుల మండలంలోని నరసాపూర్ గ్రామానికి చేరుకుని ఎన్నికల ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే పల్లా, ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం లకు ఘన స్వాగతం పలికారు గ్రామాలలోని యువత డోలు వాయిద్యాలతో స్వాగతం పలుకుగా గిరిజన మహిళలు ప్రజలు తమ ఆటపాటలతో వారికి ఎదురేగి స్వాగతం పలికారు ఈ సందర్భంగా పళ్ళ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన మంచి పనులను ఆయన ప్రజలకు వివరించారు. తరిగొప్పుల మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి ఎంపీ అభ్యర్థి కామ మల్లేశం ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి లు పూలదండలు వేసి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల వల్లే ఓటు హక్కు వచ్చిందని, అలాగే రాజ్యాంగం వల్ల తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని ఆయన ఆశయం లౌకికవాదం అని ప్రజల కోసం పనిచేసే లౌకిక వాదులకు పట్టం కట్టాలని కోరారు . మతతత్వ బిజెపిని ఓడించాలని , బిజెపి కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని నిజమైన లౌకిక పార్టీ బి ఆర్ యస్ మాత్రమేనని కారు గుర్తుపై ఓటు వేసి క్యామా మల్లేశాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి చామ మల్లేశం మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు క్యామ మల్లేశం విజయాన్ని కాంక్షిస్తూ ఎమ్మెల్యే తో పాటు బి ఆర్ఎస్ శ్రేణులు తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం బొంత గట్టు నాగారం, బోత్తల బర్రె, అంకుషాపూర్ , సోలిపురం, పోతారం, అక్క రాజు పల్లి గ్రామాలలో అభ్యర్థి క్యామ మల్లేశంతో కలిసి సుడిగాలి పర్యటన చేపట్టి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రతి గ్రామంలోనూ బి ఆర్ఎస్ శ్రేణులకు ఎమ్మెల్యే నూతన ఉత్సవాన్ని నింపి గ్రామాలోని సమస్యలను ప్రజల వద్ద నుండి ఆయన అడిగి తెలుసుకున్నారు. క్యామ మల్లేశం విజయం తధ్యమని తామంతా ఆయన విజయం కోసం కృషి చేస్తామని వివిధ గ్రామాల కార్యకర్తలు, ప్రజలు వాగ్దానం చేశారు.

## చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం...

**భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్...**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రం, లింగంపల్లి గ్రామంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ చేనేత కుల వృత్తుల సమస్యలను అడిగి తెలుసుకుని, కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వారి అభివృద్ధి కోసం ప్రవేశపెట్టినటువంటి సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించడం జరిగింది.పీఎం మిత్ర లాంటి ఎన్నో సామాజిక పెన్షన్ , భద్రత లాంటి పథకాలను వారికి రాకుండా అడ్డుకున్న ఘనత ఇక్కడి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు దక్కుతుందని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ 120 రోజుల పాలనలోని మొగ్గం గుంటలో చావు వార్తలు వినడం దురదృష్టకరం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చేనేత పాలసీని ప్రకటించి, చేనేత కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ఉంది భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా విజయం సాధించిన తర్వాత ప్రధానంగా మీ సమస్యలపై ఢిల్లీలో మాట్లాడి కార్మికులను ఆదుకొని వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

# ఐదేళ్ల పాలన చరిత్రలో నిలుస్తుంది

### నవరత్నాలతో పేదలకు సంక్షేమం అందించా
### 99శాతం హామీలు అమలు చేసిన ఘనత మాది
### అదే లక్ష్యంతో మరింత మేలు చేసేలా ముందుకు
### పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని సంక్షేమాల అమలు
### మేనిఫెస్టో అంటూ పరమపవిత్ర గ్రంథం
### పార్టీ కార్యాలయంలో మేనిఫెస్టో విడుదల చేసిన జగన్



**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్‌లో గత 58 నెలల కాలంలో హామీలు అమలు చేసిన తీరు చరిత్రలోనే నిలిచిపోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా చిరునవ్వుతో ప్రజలకు తోడుగా ఉన్నామని, ఆఖరికి కోవిడ్ లాంటి కష్టకాలంలోనూ సాకులు చెప్పకుండా సంక్షేమం అమలు చేశామని సీఎం జగన్ చెప్పారు. శనివారం ఉదయం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో 2024ను విడుదల చేశారు. మేనిఫెస్టో అంటే పవిత్రమైన గ్రంథం. గతంలో ఎన్నికలప్పుడు రంగు రంగుల హామీలతో ముందుకు వచ్చేవారు. కానీ, మేం మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్‌గా భావించాం. గత ఐదేళ్లలోనే మేనిఫెస్టోకు ప్రాధాన్యత వచ్చింది. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో, అధికారి దగ్గర మేనిఫెస్టో ఉంది. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి మేనిఫెస్టోను పంపించాం. ఓ ప్రోగ్రెస్ కార్డు మాదిరి ఏం ఏం చేశామన్నది ప్రజలకు ఎప్పటికప్పుడు వివరిస్తూ వచ్చాం. ఈ 58 నెలల్లో పథకాల్ని డోర్ డెలివరీ చేశాం. ఏ నెలలో ఏ పథకాల్ని ఇస్తామో చెప్పి మరీ అమలు చేశామని అన్నారు. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశాం. 2014లోనూ నాకు బాగా గుర్తుంది. ఆనాడు కూడా చేయగలిగిందే చెప్పాం. అమలు చేసినా, చేయకున్నా.. చంద్రబాబులా హామీలు ఇచ్చేదామని చాలామంది నా మంచి కోసమంటూ చెప్పారు. కానీ, నేను మాత్రం మోసపూరిత హామీల్లో చంద్రబాబుతో పోటీ పడలేకపోయా. చరిత్రలో చరిత్రహీనుడిగా మిగిలిపోకుండా ఉండేందుకు.. చేయగలిగింది మాత్రమే చెప్పా. 2019లో చేయగలిగిందే చెప్పా. చెప్పిందంతా చేసి చూపించి ప్రజలకు దగ్గరకు ఒక హీరోగా వెళ్తున్నా. ఇదీ గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా. ప్రజలు ఈ తేడా గమనించాలి. నాయకుడిని నమ్మి ప్రజలు ఓటేస్తారు. లీడర్‌షిప్ అంటే చెప్పిన ప్రతీ మాట అమలు చేస్తూ ముందుకు వెళ్లడమేనని అన్నారు. నా పాదయాత్రలో ఎన్నో కష్టాలు చూశాం. చదివించా లని ఉన్నా.. చదివించలేని తల్లుల పరిస్థితిని కళ్లారా చూశా. నేను చూసిన పరిస్థితులకు పరిష్కారం కోసం ఈ 58 నెలల పాలనతో పని చేశా. పేదలకు సంక్షేమం అందించాం. అర్హులను జల్లెడ పట్టి మరీ వెతికి సంక్షేమం అందించాం. ఎమ్మెల్యేలు గడప గడపకు వెళ్లడమూ ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రజలు నమ్మి ఓటేస్తే కనీసం ఒక్క హామీ అయినా చంద్రబాబు నాయుడు అమలు చేశారా?. ముఖ్యమైన హామీలతో చంద్రబాబు సంతకం పెట్టి గతంలో ఇదే కూటమి ప్రజలను మోసం చేసింది. రుణమాఫీ, డ్వాక్రా రుణాల పేరుతోనూ చంద్రబాబు మోసం చేశారు. సున్నా వడ్డీని ఎగ్గొట్టారు. సింగపూర్‌ను మించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రతీ నగరంలోనూ హైటెక్ సిటీ కడతానంటూ అబద్దాలు చెప్పారు. కనీసం ప్రత్యేక హోదా అంశాన్ని కూడా పట్టించుకోకుండా.. అదేమైనా సంజీవనా? అంటూ వెటకారంగా మాట్లాడారు. సాధ్యంకాని హామీలిచ్చి చంద్రబాబు చేసింది మోసం కాదా? విశ్వసనీయత లేనప్పుడు రాజకీయాలు చేయడం ఎందుకు?. రాజకీయ నాయకుడంటే.. తాను చనిపోయాక ప్రతీ ఇంట్లో తన ఫొటో, పేదవాడి గుండెల్లో మనం ఉండాలనే తాపత్రయం ఉండాలని అన్నారు. మొట్టమొదటిసారిగా సామాజిక న్యాయం అమలు అవుతోంది. సామాజిక న్యాయం మాటల్లో కాదు.. చేతల్లో చూపిస్తున్నాం. చట్టం అమలు చేసి 50 శాతం రిజర్వేషన్లతో నామినేటెడ్ పదవులు ఇచ్చామని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పదవులిచ్చాం. 60 శాతం మంత్రి పదవులు పేద విద్యార్థులు అనర్గళంగా ఆంగ్లంలో మాట్లాడితే మంచి ఉద్యోగాలు వస్తాయి. గ్రామ సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యాన్ని సాధ్యం చేసి చూపించాం. పంటల కొనుగోలులో దళారుల వ్యవస్థ లేకుండా చేశామని అన్నారు. మేం ఇచ్చిన హామీలను ఎంతో నిష్టగా అమలు చేశాం. ఎక్కడా లంచాల ప్రస్తావన లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమం అందించాం. 2014-19 మధ్య 32 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారు. గత 58 నెలల్లో 2 లక్షల 31 వేల ఉద్యోగాలిచ్చాం. ఆరోగ్యశ్రీ, సంపూర్ణ పోషణ, ఫీజు రియంబర్స్‌మెంట్, గోరుముద్ద, ఈ పథకాలన్నీ ఆపడం ఎవరి చేత కాదు. జగన్ ఎంతో కష్టపడితేనే ఈ పథకాలు అమలు అవుతున్నాయి. వీటిని ఆపడం, తొలగించడం ఎవరి వల్ల కాదు. చంద్రబాబు చెబుతున్న పథకాలను లక్షా 21 వేల కోట్ల రూపాయలు అవసరం. మనం అమలు చేస్తున్న పథకాలకు ఏడాదికి 29 వేల 100 కోట్లు ఖర్చు చేయాల్సిందే. అంటే.. చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ 10 హామీలకు మన సంక్షేమ పథకాల కలిపి అమలు అమలు చేయాలంటే కచ్చితంగా అక్షరాల లక్షా 50 వేల కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. మరి ఇది ఎలా సాధ్యం?.. మాట్లాడితే చంద్రబాబు సంపద సృష్టిస్తానంటారు. చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో సంపద సృష్టిని పరిశీలిస్తే.. ప్రతీ ఏడాదిలోనూ రెవెన్యూ లోటే కనిపించింది. మరి ఎక్కడ సృష్టించారు? తాను సంపద సృష్టించానని చంద్రబాబు సిగ్గు లేకుండా ఎలా చెప్పుకుంటున్నారు? అని సీఎం జగన్ నిలదీశారు. సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదు. 2014-19 చంద్రబాబు పాలనలో అప్పులు భారీగా పెరిగాయి. చంద్రబాబు హయాంలో అప్పులు 21.8 శాతం పెరిగాయి. మా పాలనలో అప్పులు కేవలం 12.13 శాతానికి పరిమితమైంది. రెండేళ్లలో కోవిడ్ పరిస్థితులతో ఆదాయం తగ్గినా సంక్షేమ పథకాలు అమలు చేశాం. చంద్రబాబు హయాంలో 4.47 శాతం జీఎస్ డీపీ ఉంటే మన హయాంలో 4.83 శాతం జీఎస్ డీపీ ఉంది. ట్యాక్స్‌లు వేసి బాదేస్తున్నారని ప్రచారం చేస్తున్నారు. అది కూడా చూద్దాం. చంద్రబాబు హయాంలో పన్నుల భారం 6.57 శాతం అయితే జగన్ హయాంలో 6.35 శాతం. అన్నింటికీ లెక్కలు ఉన్నాయి. జగన్ ఎప్పుడు అబద్ధాలు ఆడడు. జగన్ ఎప్పుడూ మోసం చేయడు. పేదలను ప్రేమించి, అభిమానించే విషయంలో మేనిఫెస్టోలో పెట్టినా.. పెట్టకపోయినా జగన్ వేసిన అడుగులు రాష్ట్రంలో ఎవరూ వేయలేరు. అవకాశం, వెసులుబాటు ఏమాత్రం ఉన్నా కూడా జగన్ పేదవాళ్ల కోసం అడుగులు వేస్తాడు. పేదవాళ్లు మంచి చేసే విషయంలో జగన్‌కు ఉన్న ప్రేమ మరెవరికీ ఉండదు.. ఉండబోదు. జగన్‌కు మనసు ఉంది. కల్మషం లేదు. పెన్షన్‌ల విషయంలో అవ్వాతాతల మీద చూపించిన ప్రేమ చరిత్రలో ఎవరూ చూపించలేదని అన్నారు. ఇకపోతే రెండు పేజీలతో కూడిన మేనిఫెస్టోను సీఎం జగన్ విడుదల చేశారు. ఇప్పుడు అమలు చేస్తున్న పథకాల విస్తరణ.. 9 ముఖ్యమైన హామీలతో కూడిన వైఎస్సార్‌సీపీ 2024 మేనిఫెస్టో చదివి వినిపించారు. రెండు విడతల్లో పెన్షన్ రూ.3,500 దాకా పెంపు(2028 జనవరిలో రూ.250, 2029 జనవరిలో రూ.250 పెంచుతాం) 66 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం దేశంలో ఏపీ తప్ప మరొకటి లేదన్నారు. అమ్మ ఒడి, విద్యాకానుక, మహిళలకు వైఎస్సార్ చేయూత తదితర పథకాల కొనసాగింపు. వైఎస్సార్ చేయూత పథకం 4 విడతల్లో రూ.75 వేల నుంచి రూ. లక్షా 50 వేలకు పెంపు. అమ్మ ఒడి రెండు వేలకు పెంచుతాం. రూ. 17వేలు చేస్తాం. తల్లుల చేతికి రూ.15 వేలు అందిస్తాం అన్నారు. రాబోయే ఐదేళ్లలో వైద్యంపై స్పెషల్ ఫోకస్ పెడతామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం పథకం కొనసాగింపు.. నాలుగు దఫాల్లో రూ.60 వేల నుంచి రూ.లక్షా 20వేలకు పెంచుతామని అన్నారు. నాలుగు దఫాల్లో ఈబీసీ నేస్తం 45 వేల నుంచి లక్షా 5 వేల రూపాయలకు పెంపు. వైస్సార్ రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంపు.. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపు, మత్స్యకార భరోసా కింద ఐదు విడతల్లో రూ.50 వేలు అందజేత, వైఎస్సార్ సున్నా వడ్డీ కింద రూ.3 లక్షల రుణం, ఆటోలకు ట్యాక్సీలు కొనుగోలు చేసేవారికి వడ్డీ రాయితీ. ఆటోలకు, ట్యాక్సీలకు వచ్చే ఐదేళ్లలో రూ.50 వేలు వాహన మిత్రను ఐదేళ్లలో రూ.50 వేల నుంచి లక్ష రూపాయలకు పెంచుతాం వంటి హామీలను పొందుపర్చారు.

# ప్రజాసంక్షేమానికి మద్దతు ఇవ్వండి

## ఓటుతో మరోమారు గెలిపించండి

## ప్రచారంలో బెల్లాన చంద్రశేఖర్ వినతి

**బొబ్బిలి, అక్షిత ప్రతినిధి :**

ప్రజా సంక్షేమానికి పని చేస్తున్న వైసిపికి ఓటుతో మద్దతు ఇవ్వాలని ఎమ్‌పి బెల్లాన చంద్రశేఖర్ కోరారు. పట్టణంలోని మార్కెట్లో శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకూ న్యాయం చేసిందన్నారు. అవినీతి రహిత పాలన అందించిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపిని గెలిపించాలని కోరారు. కళింగ వైశ్య సంఘం భవనంలో వ్యాపారులతో సమావేశం నిర్వహించి మద్దతు కోరారు. ఆయనతో వైసిపి నాయకులు శంబంగి వేణుగోపాల్, కింతలి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.28వ వార్డులో ఎమ్మెల్యే శంబంగి ప్రచారంపట్టణంలోని 28వ వార్డులో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ఓట్లను అభ్యర్థించారు. వైసిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ మంత్రి పెద్దింటి జగన్మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ, కౌన్సిలర్లు పి.ఉమశంకర్, వనజకుమారి, సునీత, పాల్గొన్నారు.వైసిపిలో పలువురు చేరికబొబ్బిలి రూరల్: పక్కి గ్రామంలో శనివారం టిడిపిని వీడి వైసిపిలో 25 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే శంబంగి పనితీరు, ప్రభుత్వ పథకాలు నచ్చి వైసిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారందరిని ఎమ్మెల్యే చిన అప్పలనాయుడు పార్టీలోకి ఆహ్వానించి కండువాలు వేశారు. పార్టీలో చేరిన వారిలో బోధల లక్ష్మి, శంబంగి ధనుంజయ నాయుడు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు తెంటు సీతంనాయుడు ఉన్నారు.సామాజిక న్యాయం వైసిపితోనే సాధ్యం: ఎమ్మెల్యే బొండపల్లి: సామాజిక న్యాయం వైసిపితోనే సాధ్యమని, ఎమ్‌పి ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపికలో టిడిపి కూటమి సామాజిక న్యాయం పాటించలేదని గజపతినగరం ఎమ్మెల్యే, వైసిపి అభ్యర్థి బొత్స అప్పలనరసయ్య ఆరోపించారు. సామాజిక న్యాయం వైసిపితోనే సాధ్యమని ఈ మేరకు టికెట్లు కేటాయింపులో బిసిలకు అధిక ప్రదాన్యత వైసిపి ఇచ్చిందని బొత్స స్పష్టం చేశారు. శనివారం మండలంలోని గొట్లాం, ఒంపల్లి, వేంద్రాం, మరువాడ కొత్తవలస గ్రామాలలో ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబుతో కలసి ఎమ్మెల్యే బొత్స ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం పేదల ఆర్థిక అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య పుట్టినరోజు సందర్భంగా గొట్లాంలో అభిమానులు, కార్యకర్తలు కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చల్ల చలం నాయుడు, జెడ్‌పిటిసి రాపాక సూర్యప్రకాశ రావు, నాయకులు బివి.ప్రభూజి, మీసాల సరోజినీ, గొండెల ఈశ్వరరావు, పిఎసియస్ అధ్యక్షులు మహంతి రమణ, మండలపార్టీ అధ్యక్షుడు బొద్దల చిన్నం నాయుడు, మాజీ ఎంపిపి బండారు బంగారం, ఈదిబిల్లి కృష్ణ, యువనాయకుడు బొత్స సాయి గురునాయుడు, మీసాల తులసీ రావు, సర్పంచ్‌లు ఎం,ఆదిలక్ష్మి, కర్రోతు శ్రీనివాసరావు, లండ నారాయణమ్మ పాల్గొన్నారు.జగనన్నతోనే ప్రజా సంక్షేమండెంకాడ: ప్రజా సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఎంపిపి బంటుపల్లి వెంకట వాసుదేవరావు, ఎమ్మెల్యే తనయుడు బడ్డుకొండ మణిదీప్ నాయుడు, ఎమ్‌పి చంద్రశేఖర్ తనయుడు బెల్లాన వంశీకృష్ణ అన్నారు. మండలంలోని పేడాడ, తమ్మాపురం, అమకాం పంచాయతీలలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా బడ్డుకొండను, ఎమ్‌పిగా బెల్లాన చంద్రశేఖర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మునాయుడు, పేడాడ సర్పంచ్ గౌరీ, అమకాం సర్పంచ్ దిండి అప్పారావు, నాయకులు చిక్కాల జనార్ధన్ రావు, గోపిరాజు, శంకర్, ఆనంద్, వినోద్, ధర్మ, కోటి తదితరులు పాల్గొన్నారు. వైసిపిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే కడు బండి శ్రీనివాసరావు కోరారు. శనివారం మండలంలోని ముసిడిపల్లి, కిల్తంపాలెం పంచాయతీ పరిధిలో గల గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనను ఎమ్మెల్యేగా, బొత్స ఝాన్సీను ఎమ్‌పిగా గెలిపించాలని కోరారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే అవకాశం తమకు మరోసారి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, కొప్పుల వెలమ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, మాజీ జెడ్‌పిటిసి సుకురు రామలక్ష్మి, వాకాడ రాంబాబు, సాంబరాజు, వైసిపి మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, స్థానిక సర్పంచ్ సులుబొంగు దారప్ప, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.నేడు ఎమ్మెల్యే బడ్డుకొండ ఎన్నికల ప్రచారం భోగాపురం : మండలంలోని ఐదు పంచాయతీల్లో ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం ప్రచారం చేయనున్నారని వైసిపి మండల అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. లింగాలవలస, మరడపాలెం ఆర్ అండ్ ఆర్ కాలనీ, చెరుకుపల్లి, గుడివాడ, రాజాపులోవ పంచాయతీల్లో ప్రచారం చేయనున్నారని అన్నారు. మండలంలోని నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

# 30వేల మంది మహిళల అదృశ్యంపై మాట్లాడరేం

## సిఎం జగన్ సారా వ్యాపారిలా వ్యవహరిస్తున్నారు

## గంజాయి విక్రయింంచే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తా

## కాకినాడ రూరల్ నియోజకవర్గం ప్రచారంలో పవన్ కళ్యాణ్

**కాకినాడ,అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో 30వేల మంది మహిళలు అదృశ్యమైనా సీఎం జగన్ ఒక్కసారి కూడా స్పందించలేదని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రంలో ఏ మూలకు వెళ్లినా గంజాయి దొరుకుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక గంజాయి విక్రయించే వాళ్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారసభలో ఆయన ప్రసంగించారు. ' ద్వారంపూడి, కన్నబాబుకు నరకం అంటే ఏంటో చూపిస్తాం. వారి అంతు తేల్చేందుకే తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం నుంచి పోటీ చేస్తున్నా. జగన్ సీఎంలా కాకుండా ..సారా వ్యాపారిలా మాట్లాడుతున్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కన్నబాబు అవినీతి పరాకాష్ఠకు చేరింది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్ వేస్తే కన్నబాబుకు ముడుపులు ముట్టజెప్పాల్సిందే. వీళ్ల వేధింపులు తట్టుకోలేక ఓ వైద్యుడు ఆత్మహత్య చేసుకున్నాడు. యువత రౌడీయిజానికి భయపడితే ఎక్కడికి పారిపోతారు. మీలో ధైర్యం కల్పించేందుకే ఇక్కడికి వచ్చా. జగన్‌ను గద్దె దించే వరకు యువత పోరాడాలి. ఐదేళ్లలో రూ.70కోట్లు ట్యాక్స్ కట్టానంటే ఎంత సంపాదించగలనో అర్థం చేసుకోండి. ఇంత డబ్బు సంపాదించి కూడా నేను ఎందుకు రోడ్లపై తిరుగుతున్నానంటే ఈ నేలకోసం కష్టపడే కొంత మంది వ్యక్తుల సమూహం కావాలి. 30 వేల మంది ఆడబిడ్డలు అదృశ్యమైతే ముఖ్యమంత్రి ఈరోజు వరకు ఒక ప్రకటన చేయలేదు.




ఇలాంటి దారుణాలు చూసినప్పుడు బాధేస్తోంది. కాకినాడ తీర ప్రాంతంలో ప్రతిసారి పడవలు దగ్ధమవుతున్నాయి. కస్టమ్స్ అధికారులు తనిఖీ చేసి బోటులో గంజాయి ఉందని గుర్తిస్తే చాలు.. స్మగ్లర్లు దాన్ని తగలబెట్టేసి వెళ్లిపోతున్నారు. 16, 17 ఏళ్ల యువత కూడా గంజాయికి బానిసలవుతున్నారు. వైకాపా అరాచకాలకు అడ్డుకట్ట వేస్తేనే సమాజం బాగుపడుతుందని పవన్ కల్యాణ్ అన్నారు.

# రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు

## పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

## దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం

## అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం

## 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర

## మీడియా సమావేశంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు.శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు. 'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

# కాంగ్రెస్ బలుపును దించాలి

## మా పథకాలు అమలు చేయకుండా చతికిల పడ్డారు

## ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను కాపాడాం

## అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకొని వెళ్లాం

## నాగర్‌కర్నూలు ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

**నాగర్‌కర్నూల్, అక్షిత ప్రతినిధి :**




బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహా సముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు



కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగరీథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తది.. ఇందులో ఏం అనుమానం లేదు.. రంది పడాల్సిన అసవరం లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలుపును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు అడుకుంటా. నీ పేగులు తీసి మెడలు వేసుకుంటా. ఆఖరికి వస్తే నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా.. ఇది సీఎం మాట్లాడే భాషేనా..? ఇది ధర్మమేనా..? తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని.. నన్ను ప్టటుకుని ఇన్ని మాటలు అనొచ్చానా..? ఇది ధర్మమేనా..?ఇదా మన తెలంగాణ గౌరవమా..? అని కేసీఆర్ నిలదీశారు. మీరే న్యాయం, ధర్మం చెప్పండి.. కర్రు కాల్చి వాత పెట్టండి.. ఎవరిని అందలం ఎక్కించాలో నిర్ణయించేది మీరే.. ఆ శక్తి ఉన్నది మీ దగ్గర. ధర్మాన్ని గెలిపించండి.. బీఆర్ఎస్ గెలిపించండి. మళ్లా మన గవర్నమెంటే వస్తుంది.. ఇది గ్యారెంటీ. ఎక్కడ పోయినా నా బస్సును కదలనివ్వడం లేదు. కచ్చితంగా జనం మారిపోయారు.. అర్థమైపోయింది. ఈ ప్రభుత్వానికి చురక పెట్టాలని, బలుపు దించాలని ప్రజలు ఉన్నారు. ఏం అనుమానం లేదు మన ప్రభుత్వమే వస్తుంది. అన్ని బ్రహ్మాండంగా చేసుకుందాం. రంది పడాల్సిన అవసరం లేదు అని కేసీఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ వెంట ఎంపి అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీమంత్రి నాగం జనార్ధన్ రెడ్డిలు ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# శివభక్తురాలిగా తమన్నా

సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.



# మమ్ముట్టి నటన అద్భుతం: విద్యాబాలన్

మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతోమంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజులపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.






# ఫహాద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్

కొంతకాలంగా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో మాలీవుడ్ సినిమాలు టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాయని తెలిసిందే. తాజాగా పాపులర్ మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ నటించిన తాజా చిత్రం ఆవేశం మరోసారి వార్తల్లో నిలిచింది. యాక్షన్ కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో రోమాంచం ఫేం జీతూ మాధవన్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ మూవీ విడుదలైన తొలి రోజు నుంచి పాజిటివ్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ చిత్రం గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రూ. 100 కోట్లకు గ్రాస్ సాధించిన మాలీవుడ్ మూవీగా నిలిచింది. మరోవైపు కేరళ బాక్సాఫీస్ వద్ద రూ. 50 కోట్ల గ్రాస్ సాధించి అరుదైన మైల్‌స్టోన్‌కు చేరుకుని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. పులిమురుగన్, బాహుబలి 2, లూసిఫర్, కేజీఎఫ్ 2, జైలర్, ఆర్‌డీఎక్స్, లియో, ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, ది గోట్‌లైఫ్ సినిమాల తర్వాత ఈ మైల్‌స్టోన్ చేరుకున్న 12వ సినిమాగా ఆవేశం రికార్డుల్లోకెక్కింది. మొత్తానికి ఫహద్ ఫాసిల్ క్రేజ్‌కు మాలీవుడ్ బాక్సాఫీస్ షేక్ అవుతుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో మాలీవుడ్ నుంచి ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, సినిమాలు 100 కోట్ల క్లబ్‌లో ఎంట్రీ ఇచ్చాయని తెలిసిందే. తాజాగా ఆవేశం కూడా ఈ జాబితాలో చేరిపోయింది. ఈ చిత్రాన్ని నజ్రియా నజీమ్ నిర్మించడం విశేషం. ఫహద్ ఫాసిల్ ప్రస్తుతం తెలుగు పాన్ ఇండియా ప్రాజెక్ట్ పుష్ప ది రూల్‌లో నటిస్తున్నాడు. పుష్ప ది రైజ్‌లో ఒకటి తగ్గింది.. అంటూ తనదైన మ్యానరిజంతో అలరించాడు ఫహద్ ఫాసిల్. మరోవైపు తమిళంలో మారీసన్, వెట్టయియాన్ చిత్రాల్లో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉన్నాయి.

# కథాకథనలో కానరాని సీక్వెన్స్

దర్శకుడు హరి సినిమా అనగానే యాక్షన్ ప్రియులు ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. 'సింగం' సినిమాలతో ఆయన చూపించిన ప్రభావం అలాంటిది. విశాల్‌తో ఆయన చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు కూడా మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. కొంత విరామం తర్వత ఈ కలయికలో రూపుదిద్దుకున్న చిత్రమే.. 'రత్నం'. ప్రేక్షకుల్లో మంచి అంచనాల్ని సృష్టించి... ప్రచార చిత్రాలతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా విడుదల అయ్యింది. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దుల్లో సాగే కథ ఇది. లక్ష్యం కోసం హత్యలు చేయడానికైనా వెనకాడని యువకుడు రత్నం (విశాల్). తాను మావయ్య అని పిలుచుకునే ఎమ్మెల్యే పన్నీర్‌స్వామి(సముద్రఖని) అండతో అప్పుడప్పుడూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ పనులు చక్కబెడుతుంటాడు.





# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు

## సమంత క్రేజీ నిర్ణయం

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది.

# సారథిలో డాల్బీ మిక్సింగ్ స్టూడియో

హైదరాబాద్ కీర్తిలో మరో అద్భుతం చోటుచేసుకోబోతోంది. విజువల్ రంగంలో ఓ వండర్ ఆవిష్కృతం కాబోతున్నది. హైదరాబాద్‌లోని శ్రీ సారథి స్టూడియోలో సాంకేతికంగా సరికొత్త హంగులతో ఏర్పాటు చేసిన డాల్బీ మిక్సింగ్ స్టూడియో ఈ రోజు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైంది. ప్రస్తుతానికి ఈ స్టూడియోను ప్రభాస్ కల్కి సినిమా కోసం ఉపయోగించనున్నారు. ఈ కార్యక్రమానికి కీరవాణి, నిర్మాతలు కె.ఎల్ నారాయణ, దామోదర ప్రసాద్ , కె.ఎస్ రామారావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టూడియోను ప్రారంభించారు.

# నేను పక్కా లోకల్-మీ వాడిని ఆదరించండి

-ఖమ్మం బీఆర్ యస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నేను పక్కా లోకల్ మీలో ఒకడిని మీ వాడిని అందరివాడిని అక్కున చేర్చుకోండి... ఆదరించండి. నాకు ఓటు వేసి గెలిపించండి..మీకు నేను అన్ని విధాలా అండగా ఉండి ఐదేళ్లు కాపాడుకుంటానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు అన్నారు. ఏన్కూరు మండలం తిమ్మారావుపేట లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు షోకు ప్రజలు, కార్యకర్తలు ఉవ్వెత్తున హాజరై నీరాజనం పలికారు.నామ ను అక్కున చేర్చుకున్నారు.ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ రెండు సార్లు ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపిస్తే తెలంగాణ ప్రయోజనాలు కాపాడడం తో పాటు పార్లమెంట్ సాక్షిగా జిల్లా ప్రజల సమస్యలపై గళం విప్పి, సాధించానని చెప్పారు. ఎంపీలందరికంటే ఎక్కువ రోజులు పార్లమెంట్ కు హాజరై ఎక్కువ ప్రశ్నలు అడిగి ఉత్తమ పార్లమెంటేరియన్ గా గుర్తింపు తెచ్చుకుని జిల్లా ప్రజల గౌరవాన్ని దేశ స్థాయిలో పెంచానని అన్నారు.మళ్లీ ఇప్పుడు గెలిపించి పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాజకేయాల్లోకి రాకముందు నుంచే జిల్లా ప్రజలతో అనుబంధం ఉందన్నారు. పాల్వంచలో టెన్త్ వరకు కొత్తగూడెంలో ఇంటర్ చదువుకున్నానని తన తండ్రి నామ ముత్తయ్య పేరుతో ట్రస్ట్ పెట్టి పేదలు బడుగు బలహీన వర్గాల వారికి సేవా కార్యక్రమాలు చేశానని చెప్పారు. పిలిస్తే పలికే లోకల్ వాడినని ఆశీర్వదించాలని అన్నారు. సంపాందించిన దానిలో కన్న బిడ్డలకు పెట్టుకున్నట్లు ప్రజల పెట్టుకుని, నిత్యం వారితో 30 ఏళ్లుగా మమేకమై ఉన్నానని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త నామనే అనుకుని గడప గడపకు వెళ్లి తలుపు తట్టి, కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి వివరించి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టి, ప్రజలతో కలిసి పోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇంచార్జి బాణోత్ మదన్ లాల్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మండల గ్రామ నాయకులతో పాటు జెట్పీటీసీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, ఏప్రిల్27 అక్షిత ప్రతినిధి**

వలిగొండ మండల పరిధిలోని దాసి రెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తేపు లలిత అనారోగ్య కారణంగా మృతి చెందడం జరి గింది. వారి కుటుంబానికి దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బాలగోని లక్ష్మీనారాయణ గౌడ్ రూ.5000 బీపీల్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాపోలు విష్ణు, దాసరి శ్రీనివాస్, రాసూరి ఐ లయ్య,కుటుంబ సభ్యులు తదితరులు పా ల్గొన్నారు.



# చేరికలపై భగ్గుమన్న కాంగ్రెస్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



హైదరాబాద్ గాంధీభవన్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జి దీపాదాస్ మున్షి సమక్షంలో మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తిరునగరు భార్గవ్, 12 మంది కౌన్సిలర్లు, ఇద్దరు మాజీ చైర్మన్లు కాంగ్రెస్ పార్టీలో చేరారన్న వార్తలు టీవీల్లో, సోషల్ మీడియాలో రావడం వైరల్ కావడంతో మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు భగ్గుమన్నారు, ఒక దశలో ముకుమ్మడిగా రాజీనామా చేస్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, డిసిసి అధ్యక్షుడు కె. శంకర్ నాయక్, డి. స్కైల్యాబ్ నాయక్ వర్గ విభేదాలు మాని ముఖ్య నాయకులంతా ఏకమై ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని స్థానిక అందరు భార్గవ్ చేరికకు నిరసనగా రాజీనామా చేయాలని అతను ఉంటే పార్టీకోసం పని చేయలేమని నిరసన ఆందోళన వ్యక్తం చేశారు. చేరికపై ఎమ్మెల్యేను గాని డిసీసీ అధ్యక్షుడిని సంప్రదించక పోవడం దారుణమన్నారు. నాయకుల ఆందోళన, నిరసనను టీపిసీసీ వర్కింగ్ అధ్యక్షుడు, ఎమ్మెల్సి మహేష్ కుమార్ గౌడ్ ఫోన్ లో ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు తెలిపారు. భార్గవ్ చేరికపై రాష్ట్ర ఇంచార్జి మున్షితో చర్చించి చెబుతామని తొందర పడొద్దని గౌడ్ సలహా ఇవ్వడంతో సుమారు గంటన్నర సేపు ఉత్కంఠ నెలకొంది. అనంతరం మునిసిపల్ చైర్మన్ భార్గవ్, కౌన్సిలర్ల చేరికను పక్కకు పెట్టినట్టు వాట్సాప్ లో మహేష్ కుమార్ గౌడ్ లేఖ పంపడంతో శాంతించారు. సంబంధిత ఎమ్మెల్యేలు, డిసిసి అధ్యక్షులను సంప్రదించే చేరికలుంటాయని లేఖలో పేర్కొనడంతో నాయకులు, కార్యకర్తలు శాంతించారు. తొలుత కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గోడ దూకే నాయకులపై 60 ఫ్లెక్సీలు పట్టణ ప్రధాన కుడళ్ళలో వెలిసాయి. దూకే నాయకుల్లారా ఖబర్దార్ ఫ్లెక్సీలకు చెప్పుల దండలు వేసి పేడ కొట్టారు. కాంగ్రెస్ లోకి గట్టి బుద్ధి చెబుతామని హెచ్చారించారు.

# ఓటు హక్కుపై ఫోటో ప్రదర్శన





సందర్శించిన లోక్ సభ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశి







**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ఓటు హక్కుపై కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యం లోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ నల్గొండ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను నల్గొండ పార్లమెంటు సాధారణ ఎన్నికల పరిశీలకులు, సీనియర్ ఐఏఎస్ అధికారి మనోజ్ కుమార్ మానిక్ రావ్ సూర్యవంశీ శనివారం ఉదయం సందర్శించారు.ఎన్నికల ప్రస్తానంతో పాటు, ఓటరు గైడ్ పై సిబిసి ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను ఆయన ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఓటర్లలో చైతన్యం కోసం ఇలాంటి ఫోటో ఎగ్జిబిషన్ లు మరింత విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఒక్క ఓటరు తమ హక్కును ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.స్వీప్ కార్యక్రమం కింద మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, స్వీప్ నోడల్ అధికారి ఎన్. ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా సమాచార, ప్రచార సంబంధాల శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, సీబీసీ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటి అధికారి కోటేశ్వర రావు, ఐకేపీ డీపీఎం అరుణ్ కుమార్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్, లైబ్రేరియన్ రాజారాం, భోదన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును వినియోగించు కోవాలి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

లోకసభ ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొని ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని లోకసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి అన్నారు.శనివారం ఆయన నల్గొండ పార్లమెంటు పరిధిలోని వివిధ మండలాలలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కేషరాజుపల్లి, తిప్పర్తి, మాడుగులపల్లి, కుక్కడం, వేములపల్లి తదితర మండలాలు, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కనీస సౌకర్యాలను ,ఇతర అంశాలను పరిశీలించారు. అనంతరం మిర్యాలగూడలోని లోకసభ ఎన్నికల పంపిణీ రిజిస్ట్రేషన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము తనిఖీ చేశారు.ఆయా పోలింగ్ కేంద్రాల సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకసభ ఎన్నికల సందర్భంగా ఎక్కువ పోలింగ్ అయ్యేవిధంగా చూడాలని ,ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ చిట్టిలను పంపిణీ చేయాలని, అదే సమయంలో పోలింగ్ తేదీని సైతం తెలియజేయాలని సూచించారు. మిర్యాలగూడ ఆర్డిఓ శ్రీనివాసరావు, తహసిల్దార్ హరిబాబు ,ఆయా మండలాల తహసిల్దార్లు ఉన్నారు.



# 100% కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ











**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో 100% కేసుల పరిష్కారం దిశగా న్యాయ వ్యవస్థ ముందుకు సాగుతున్నదని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే అన్నారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన అధునాతన 5 కోర్టుల భవనాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కోర్టులో నూతనంగా నిర్మించిన 5 కోర్టుల అదునాతన భవనంలో డిజిటలైజేషన్ తో పాటు, అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రత్యేకించి లైబ్రరీ, రిక్రియేషన్ వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. కోర్టుల డిజిటలైజషన్ లో నల్గొండ రెండవదని ,పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్, మౌలిక సదుపాయాల కల్పనతో న్యాయ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు మంచి అవకాశం కలుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని జిల్లా కోర్టులను డిజిటలైజేషన్ కు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. చాలామంది పౌరులకు న్యాయవ్యవస్థతో సంబంధం ఉంటుందని ,ఎప్పటికప్పుడు వచ్చే మార్పులకు అనుగుణంగా న్యాయవ్యవస్థ పనిచేసినట్లయితే చట్టాలను సమర్థవంతంగా అమలు చేయవచ్చని అన్నారు. అంతేకాక మౌలిక సదుపాయాలు , అన్ని రకాల సౌకర్యాల కల్పనతో పాటు, అడ్వకేట్లు న్యాయాధికారులకు ఎప్పటికప్పుడు సామర్థ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, సుప్రీంకోర్టు సైతం సామర్థ్యం పెంపుదలకు ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. న్యాయం కోసం కోర్టుకు వచ్చేవారికి అందుబాటులో ఉన్న చట్టాలు, సౌకర్యాలతో నాణ్యమైన న్యాయాన్ని ఇచ్చేందుకు న్యాయవ్యవస్థ కు ఇది మంచి అవకాశం కలుగుతుందని ఆయన తెలిపారు. ఇకపై నల్గొండ జిల్లా కోర్టులో కేసులన్నింటిని డిజిటలైజేషన్ చేసే అవకాశం ఉందని అన్నారు.నల్గొండ బార్ అసోసియేషన్ మరియు బెంచ్ సమన్వయంతో న్యాయం కోసం వచ్చే ప్రజల కోసం సహకరించి సత్వర న్యాయం అందించాలని కోరారు. హైకోర్టు జడ్జి వినోద్ కుమార్, లక్ష్మణ్, విజయ్ సేన్ రెడ్డి ,జిల్లా ప్రిన్సిపల్ ,సెషన్స్ జడ్జి నాగరాజు, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు మాట్లాడారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి,నూతన కోర్టు ఆవరణలో మర్యాదపూర్వకంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, హైకోర్టు జడ్జిలను కలిసి బొకేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు ,న్యాయ అధికారులు, అడ్వకేట్లు ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



# తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 28 ఏప్రిల్ 2024 పేజీలు : 8

## సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయండి



వార్త 8లో

# ఎన్నికల్లో చరిత్ర పునరావృతం



-పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవాలి
-తెలంగాణ బిల్లుపై మొదటి ఓటు వేయడం అదృష్టం
-బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యకర్తలతో జరిగిన సమావేశంలో నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ ఏవిధంగానైతే చరిత్ర తిరగరాశారో అదే విధంగా కెసిఆర్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అత్యధిక సీట్లు గెలిచి చరిత్రను తిరగ రాస్తుం దని చెప్పారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు తాను మొదటి ఓటు వేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని చాలా సంతోషంగా ఉంద న్నారు. అందరి కష్టం వల్లే తెలంగాణ సాధించుకుని రాష్ట్రంలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ...మిగతా 2లో



## ముఖ్యమంత్రిని కలిసిన రాష్ట్ర కురుమ సంఘం నాయకులు

వార్త 8లో



వార్త 2లో

## మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం



## 94 లీటర్ల మద్యం పట్టివేత...

వార్త 8లో



## మిర్యాలగూడకు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర -2

వార్త 2లో

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ స్పీకర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని దుబ్బ తండా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేదావత్ విజయ్ కుమారుడు కృష్ణ - జెన్నీ వివాహ మహోత్సవంలో పాల్గొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఊకల్ బాలాజీ తండా గ్రామంలో మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సోదరుడు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లక్షన్ నాయక్ కుమారుడు విక్రాంత్ నాయక్ - అనురాధ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుల హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి జడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం ..ఇటుకల జాన్ రెడ్డి

వార్త 8లో

# మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యం

## డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

బలహీన వర్గాల బద్ధ శత్రువుగా నిలిచిన బీజేపీని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బిజెపిని ఓడించడమే సామాజిక శక్తులకు కర్తవ్యమని డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్పిఎస్) మిర్యాలగూడలో వల్లంపట్ల వెంకన్న అధ్యక్షతన శనివారం జరిగిన సమావే శంలో అనిల్ కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానిది నియంతృత్వ, నిరంకుశ, మతతత్వ పాలనని ఆరోపించారు. స్వాతంత్ర్య సమరయోధుల రక్తంతో రాసిన భారత రాజ్యాంగాన్ని అహంకారంతో మార్చడానికి ప్రయత్నిస్తు న్నారని అయన మండిపడ్డారు. మోదీ తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు. మోదీ సర్కార్ మహిళలను అణిచివేసేవారిని, రేపిస్టులను కాపాడు తున్నదన్నారు . ఎలక్టోరల్ బాండ్లతో వ్యాపారులను దోచుకుంటున్నదన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని ఈడీ, సీబీఐ ఏజెన్సీలతో బెదిరి స్తున్నదన్నారు. ప్రజలు ఎన్ను కున్న ప్రభుత్వాలను ధనబలంతో కుల్చేస్తున్నదన్నారు. నిత్యావసరాల ధరల పెరుగుదలతో సామాన్యులు కష్టాలు పడు తుంటే ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతోందని తప్పు డు లెక్కలు చెబుతూ ప్రజలను మభ్యపెడుతో ందన్నారు. పదేండ్ల బీజేపీ పాలనలో దేశం ప్రమాదకర సుడి గుండంలో చిక్కుకుపోయిందని చెప్పడానికి సందేహంలేదని అనిల్ కుమార్ విమర్శించారు. మహిళల హక్కులను కాలరాస్తున్న రన్నారు దేశంలోని మహిళల హక్కులను మోదీ సర్కారు కాల రాస్తున్నదని ఆరోపించారు. మణిపూ ర్లో మహిళలను నగ్నంగా ఊరేగించినప్పుడు బాధితుల పక్షాన బీజేపీ ప్రభుత్వం ఏమీ చేయలేకపోయిందన్నారు. పైగా మహిళలు ఎలాంటి దుస్తులు ధరించాలో బీజేపీ నేతలే చెబుతారన్నారు. మహిళలు ఎవరిని ప్రేమించాలో, ఎవరిని పెండ్లి చేసుకోవాలో నిర్ణయించుకునే హక్కు కూడా మహిళలకు లేకుండా చేశారని వివరించారు. ఇలాంటి సమయంలోనూ మౌనంగా ఎందుకు ఉండాలని ప్రజలు మేల్కొనడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. ఈ రోజు దేశమం తటా ఎన్నికలనే గొప్ప యుద్ధం జరుగుతున్నదని ఈ యుద్ధంలో ఓ వైపు ప్రజలను ఏకం చేస్తూ వారి భవిష్యత్తుపై దృష్టి పెట్టే వారుంటే మరోవైపు ప్రజల దృష్టి మళ్లించి బీజేపీ కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తుందన్నారు. ఓటే ఈ యుద్ధంలో ఏ పక్షం గెలుస్తుందో నిర్ణయిస్తుంది. దేశం పట్ల గురుతరమైన బాధ్యతతో సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులనే గెలిపించాలని ప్రజలను కోరారు. దేశం నిరుద్యోగం, పేదరికంతో అల్లాడు తుంటే ప్రధాని తన కార్పొరేట్ మిత్రుల ప్రయోజ నాల కోసం విధానాలు రూపొందిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల చెమట, శ్రమతో నిర్మించిన దేశ ఆస్తులను మోదీ తన బిలియనీర్ స్నేహితులకు అప్పగిస్తున్నారని అన్నారు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయడానికే సీఏఏ వంటి చట్టాలు తెచ్చారని అనిల్ కుమార్ విమర్శించారు. సమావేశంలో బంటు వెంకటేశ్వర్లు సిపిఐ నియోజవర్గ ఇన్చార్జ్, గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి డి లింగానాయక్, మండల సిపిఐ కార్యదర్శులు ఎండి సయీద్, జిల్లా యాదగిరి, జిల్లా సుధీర్, మామిడాల మార్తమ్మ, రామలింగం, పోలేపల్లి సైదులు, సుధాకర్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడకు చేరుకున్న విజయ సంకల్ప యాత్ర -2

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపు కోసం చెప్పట్టిన విజయసంకల్ప యాత్ర శనివారం మిర్యాలగూడ చేరుకుంది. రాజీవ్ భవన్ లో జరిగిన సమావేశంలో రాష్ట్ర వికలాంగుల సంక్షేమ, సహాయ సంస్థ ఛైర్మెన్ ముత్తినేని వీరయ్య మాట్లాడుతూ వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బిసి కులాల మద్దతు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ఉంటుంది అని అన్నారు. వీరయ్యను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి చీలకూరి బాలు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పొలగాని వెంకటేష్ గౌడ్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎ.సలీమ్, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ ఆరిఫ్, పెరికకుల స్టేట్ అధ్యక్షులు మల్లికార్జునరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజహర్, పట్టణ ఉపాధ్యక్షులు సికిందర్, వార్డ్ కౌన్సిలర్లు, వార్డ్ ఇంచార్జిలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ లకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ లను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కింది

నాంపల్లి, అక్షిత న్యూస్:

గత బిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్స్ చేసిన 20 రోజుల సమ్మె సందర్భముగా ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం లో అంగన్వాడి టీచర్స్ రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ స్కిం ద్వారా టీచర్ కు 2 లక్షలు ఆయా కు 1లక్ష రూపాయలు తో పాటు ఆసారా పెన్షన్ ఇస్తాం అని హామీ ఇచ్చిం యూనియన్ నాయకులు ముందు ఒప్పుకుని జీవో విడుదల చేశారు. ఈనాటి ప్రజా పాలన అందిస్తున్నాం అనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఐసిడిఎస్ మెమో %చీశీ 1334 /×% సిడిఎస్ -1/2024డేటెడ్ : 26/04/2024 ప్రకారం ఈ నెల ఏప్రియల్ 31 నాటికి సర్వీస్ పూర్తీ చేసిన అంగన్వాడీ టీచర్స్ అందరిని పదవీవిరమణ చేయాలి అని బెనిఫిట్స్ క్రింద టీచర్ కు ఒక లక్ష , ఆయాకు 50, వేలు ఇస్తాం అని సర్కులర్ విడుదల చేశారు అని అన్నారు. గత ప్రభుత్వం 2 లక్షలు టీచర్ కు హెల్పేర్ కు 1 లక్ష ఇస్తాం అని జీవో విడుదల చేస్తే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గతం కంటే పెంచాలిసింది పోయి తక్కువ చేయటం దుర్మార్గం అని ఏఐటీయూసీ అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మఆగ్రహం వ్యక్తం చేశారు . గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి నెల 14 వ తేదీ నాటికి అంగన్వాడీ ల గౌరవ వేతనం జీతం ఇచ్చారు. అని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు నెలలు కావస్తున్నా ఇంత వరకు పెండింగ్ జీతం ఇవ్వలేదు అని అన్నారు. వేసవి సెలవలు ఇస్తాం అని మంత్రి సీతక్క హామీ ఇచ్చి మాట నిలుపుకోలేదు అని ప్రభుత్వ పాట శాలలు కు సెలవలు ఇస్తున్న ప్రభుత్వం చిన్న పిల్లలు గర్భిణీ లు మండు టెండల్లో అంగన్వాడీ కేంద్రాలకు ఎలా వస్తారో అధికారులు సమాధానం చెప్పాలి అని అన్నారు. తక్షణం గత ప్రభుత్వ హయం లో ఇచ్చిన రిటైర్డ్ మెంట్ బెనిఫిట్స్ ఇచ్చే జీవో ను అమలు చెయ్యాలి అని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సర్కులర్ రద్దు చెయ్యాలి అని లేని ఎడల మరో సారి ప్రభుత్వం విధానాలు పై నిరసనగా సమ్మె కు అంగన్వాడి లు సిద్ధం కావాలి అని ఆమె కోరారు. ఈ కార్య క్రమం లో రాష్ట్ర ఏఐటీయూసీ కౌన్సిల్ మెంబర్ శాంత కుమారి, యాదమ్మ, స్వరాజ్యం స్వప్న సరస్వతి ఇందిర విజయ తదితరులు పాల్గొన్నారు.




# ఎన్నికల్లో చరిత్ర పునరావృతం

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమకారులను చరిత్ర ఉన్నంతకాలం గుర్తుంచు కుంటారని చెప్పారు.ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణను కాపాడుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి తనను గెలిపించి కేసీఆర్ కు అండగా నిలవాలని పేర్కొన్నారు. 15 వ లోక్ సభ లో తెలంగాణా బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంలో పార్లమెంట్ ను స్తంభింపజేసి రాష్ట్రాన్ని సాధించామని చెప్పారు. తరవాత కేసీఆర్ సీఎం గా 10 ఏళ్ళు పరిపాలించుకునిపెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకొని తెలంగాణ ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చుకున్నామని తెలిపారు. తాగునీటికి సాగునీటికి ఇబ్బంది లేకుండా అన్ని సమకూర్చుకుని యావత్ తెలంగాణా సమాజాన్ని మార్చుకున్నామని చెప్పారు. ఉద్యమ కారుల త్యాగాన్ని కష్టాన్ని చరిత్రలో మరువ లేమన్నారు. 2019 ఎన్నికల్లో కనీవినీ ఎరుగని రీతిలో కారు గుర్తుకు ఓట్లు వేసి బ్రహ్మాండ మైన మెజార్టీతో గెలిపించారని మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపితే కేంద్రంతో కొట్లాడి నిధులు తెచ్చి మరింత అభివృద్దిని సాధిస్తానని అన్నారు. ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాలో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర ను విజయ వంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణా తల్లి చిత్ర పటానికి పూల మాలలు వేసి జై తెలంగాణా అంటూ నినదించారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు సుడా మాజీ ఛైర్మన్ బస్సు విజయకుమార్ నాయకులు ఆర్జేసీ కృష్ణ పగడాల నాగరాజు బిచ్చాల తిరుమలరావు ఉప్పల వెంకటరమణ తాజుద్దీన్ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త... నోరు అదుపులో పెట్టుకో

## - కోమటిరెడ్డి విమర్శించే స్థాయా నీది

## - కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల విష్ణు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

పాడి కౌశిక్ రెడ్డి తస్మాత్ జాగ్రత్త జర నోరు అదుపులో పెట్టుకో కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదని నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు నోముల విష్ణు హెచ్చరించారు. తెలంగాణ ఇవ్వకపోతే మంత్రి పదవికి సైతం రాజీనామా చేసిన నాయకుడిని పట్టుకొని ఏం మాట్లాడుతున్నావ్ నీకు మతిస్థిమితం లేకుండా ఎన్నికల ముందు ఏం మాట్లాడినావో గుర్తుందా గెలిస్తే విజయాత్ర, లేకపోతే శవయాత్ర అని బ్లాక్ మెయిల్ చేసి ఓట్లు దన్నుకున్నావు.



కన్నతల్లి పాలు తాగి తల్లి రొమ్ములు గుద్దే నువ్వు కోమటిరెడ్డి గురించి మాట్లాడే అర్హత నీకు లేదన్నారు. మీ దొరకి నువ్వు ఫామ్ హౌస్ లో ఎలాంటి పని చేసి టికెట్ తెచ్చుకున్నావో అందరికీ తెలుసు అని అలాంటి నువ్వు కోమటిరెడ్డి గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన







మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం-13కు నియమింపబడ్డ రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ శనివారం మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో కొన్ని పోలింగ్ కేంద్రాలు, ఈవిఎం స్ట్రాంగ్ రుంలను పరిశీలించారు. మాడ్గులపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 40, 41, వేములపల్లి మండలంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 35, 37, మిర్యాలగూడ పట్టణంలోని పోలింగ్ కేంద్రం నెంబర్ 116, 122 మినా ఇంజినీరింగ్ కళాశాల, దామరచర్ల మండలంలోని రాళ్ళవాగుతండ గ్రామం పోలింగ్ కేంద్రం నెంబర్ 208 లను పరిశీలించారు. వీటితో పాటు వేములపల్లి మండలం లోని శెట్టిపాలెం వద్ద ఏర్పాటు చేసి న ఎస్ఎస్టీ, చెక్‌పోస్టును కూడా పరిశీలించారు. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంకు సంబంధించి మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయబడిన స్ట్రాంగ్ రూమ్‌ను, ఎన్నికల సామాగ్రి పంపిణి స్వీకరణ (డీఆర్‌సీ) కేంద్రాన్ని కూడ పరిశీలించారు. ఎక్కువ పోలింగ్ అయ్యేలా చూడాలని కోరారు. ప్రతి ఒక్క ఓటర్ కు స్లిప్పులు పంపిణి చేయాలని కోరారు. ఏర్పాట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట మిర్యాలగూడ ఆర్డీఓ, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ రావు, తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, వెంకటేశ్వర్లు, ఆర్ఐ రామకృష్ణ తదితరులున్నారు.

# అభివృద్ధి మోదీతోనే సాధ్యం

## బిజెపి మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులుబింగి రమేష్ యాదవ్



మరిపెడ అక్షిత ప్రతినిధి:-

భారతదేశ అభివృద్ధి ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోనే సాధ్యపడుతుందని మహబూబా బాద్ జిల్లా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ అన్నారు. మరిపెడ మండలం గుండెపుడి గ్రామం లో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో బిజెపి అభ్యర్థి మహబూబాబాద్ ఎంపీ ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బింగి రమేష్ యాదవ్ మాట్లాడుతూ బిజెపికి ఓటు వేసి బిజెపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు . గుండెపుడి గ్రామం లో ఇంటింటికి వెళ్ళి ప్రచారం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణయ్య , మహేష్, సరిత, నాగమణి, కలమ్మ, విజయ, ఎల్లమ్మ, అనుష పద్మ , మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# భార్గవ్ చేరికను ఒప్పుకోం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

స్థానికంగా కాంగ్రెస్ పార్టీలో చె(ల్ల)రని వారు ఇతర ప్రాంతాలకు వెళ్లి అక్కడ కొంతమంది పెద్ద నేతల సమక్షంలో కాంగ్రెస్ లో చె(ల్లు)రుతున్నారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యేలను కాదని హైదరాబాద్, నల్లగొండలలో ఆయా కాంగ్రెస్ నేతల సమక్షంలో చేరుతున్నారు. మిర్యాలగూడ మునిసిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కాంగ్రెస్ లో చెరెందుకు సిద్ధమవుతున్న స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ రాష్ట్ర, జిల్లా అగ్రనేతలకు ప్రస్తుతం తమ పార్టీకున్న బలం చాలని పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ తీసుకో వస్తామంటూ భార్గవ్ రాకను ఆమోదించడం లేదన్నట్టు నేతలకు స్పష్టం చేశారు. అయినా స్థానికులను కాదని కాంగ్రెస్ లో చేరడం రసాభాసగా మారింది. అదేవిధంగా అడవిదేవులపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కూరాకుల చిన్నరామయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి చీఫ్ ను కాదని రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు జగ్గారెడ్డి సమక్షంలో గాంధీభవన్ లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బి.నరేందర్ మిర్యాలగూడలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఇలా స్థానికంగా సమ్మతి లేకున్న వారికీ పరిచయం ఉన్న నేతల ద్వారా హైదరాబాద్ గాంధీభవన్ లో తీర్థం పుచ్చుకుంటున్నారు. ఇలా చేరికలు జరుగుతుండటంతో స్థానిక నేతలు వారి రాకను వ్యతిరేకిస్తున్నారన్నది స్పష్టమవుతున్నది.

# కెసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి అక్షిత ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం ఈనెల 28వ తేదీ ఆదివారం రోజు వరంగల్లో నిర్వహిస్తున్న కెసిఆర్ బస్సు యాత్ర, రోడ్ షోకు మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు రోడ్డు షో ను విజయవంతం చేయాలని, పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం రోజు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాల పార్టీ ఇన్చార్జులు ముఖ్య నాయకులతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ ఇంచార్జిలు మాజీ స్పీకర్ మధు సుధనా చారి, మెట్టు శ్రీనివాస్, రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, యూత్ అధ్యక్షుడు ముత్తడి సాగర్ రెడ్డి, వివిధ గ్రామాల పార్టీ ఇంచార్జి లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి.... ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి....

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగాం పట్టణ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ 23 వ ఆవిర్భావ దినోత్సవ పార్టీ పతావిష్కరణ కార్యక్రమం జరగగా జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ పతాకమైన గులాబీ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి పునర్వైభవం రావాలని అందుకు ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని కెసిఆర్ ఆశయాలను కొనసాగించి తెలంగాణ పునర్నిర్మాణం కావించాలని కోరారు. ఈ కార్యక్రమంలోమాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టీ. రాజయ్య మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, బక్క నాగరాజు, నరసింగరావు , బాల్ది సిద్ధి లింగం, ఊడువుల నరసింహులు, కౌన్సెలర్లు, ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో ఇల్లు కూల్చి వేత యత్నం

**-మహిళలపై దాడులు తగవు**

**-నిందితులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణ కల్పించాలి**

**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు డిమాండ్**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

కోర్టు పరిధిలో కేసు నడుస్తుండగా ఈ స్థలం తమదని ఆరోపిస్తూ కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా కు చెందిన వ్యక్తులు శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల ప్రాంతంలో ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీ 15 వ లైన్ చివరి లో ఉన్న ఇంటిని రెండు జెసిబి లు ఒక డోజర్ నూ తీసుకొని ఇల్లు కూల్చి వేతకు ప్రయత్నించటం ఆ సమయంలో ఇంటిలో ఉన్న మహిళలపై కర్రలతో మరియు రాళ్లతో దాడులకు పాల్పడటం భావ్యం కాదన్నారు.వెంటనే నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించి బాధితులకు రక్షణ కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు డిమాండ్ చేశారు. శనివారం సంఘటన స్థలానికి ప్రజా సంఘాలు మహిళా సంఘాలతో కలిసి సందర్శించి మాట్లాడారు.కోర్టు పరిధిలో ఇంటికి సంబంధించిన వివాదం ఉండగా చట్టాన్ని తమ చేతులలోకి తీసుకోవడం సమంజసం కాదని ఖమ్మం నగరంలో పెరుగుతున్న రియల్ ఎస్టేట్ మాఫియా ఆగడాలకు ఇది ఒక నిదర్శనం అన్నారు. పోలీసులు వారితో పాటు ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయంపై దృష్టి సారించి బాధితులకు న్యాయం చేకూర్చాలని కోరారు.స్థానిక పోలీసులు కొందరు మరి కొందరు రాజకీయ నాయకులు ఇందులో కుమ్మక్కైనట్లు కనిపిస్తోందని వారు ఆరోపించారు.వీరి వెనక బడా రాజకీయ నేతలు ఉండటం వల్ల ఈ మాఫియా ఈ విధంగా రెచ్చిపోయిందని తెలిపారు.నిన్న మొన్నటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉండి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరిన వ్యక్తుల ప్రమేయం ఉందన్నారు.ఈ విషయంలో న్యాయం జరిగే వరకు తాము వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.జిల్లాలో న్యాయం జరగకుంటే రాష్ట్రస్థాయిలో కూడా తాము ఉద్యమిస్తామన్నారు.వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు ఉపేంద్ర బాయి జిల్లా ప్రధాన కార్యదర్శి ఝాన్సీ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం భద్రాద్రి - కొత్తగూడెం జిల్లా కన్వీనర్ విక్టోరియా బీసీ మహిళా సంఘం నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కన్వీనర్ నజీమా లు మాట్లాడుతూ ఇంటిలో మహిళలు ఉండగా కొందరు దుండగులు ఇల్లును కూల్చివేతకు ప్రయత్నించటం మహిళలపై కర్రలు రాళ్లతో దాడులు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. ఖమ్మం జిల్లా లో ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నారని ఆ మంత్రులు దీనిపై వెంటనే దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంస్కృతి ఖమ్మం జిల్లాలో చోటు చేసుకోవటం భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ మహిళలకు తమ మహిళా సంఘాలు అండదండలుగా ఉంటాయని పోలీసులు దీనిపై ఎలాంటి ఒత్తిడి లకు లోను కాకుండా చట్టపరమైన చర్యలను తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బద్రునాయక్ ఐక్య వేదిక ముఖ్య సలహాదారులు రిటైర్డ్ సీఐ పుల్లూరి నాగయ్య వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాల నాయకులు పద్మ, దినకుమారి ఉష ఝాన్సీ చందు కృష్ణవేణి సుశీల బాయ్ స్వాతి రవీందర్ నాయక్ వీరన్న నాయక్ పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి బ్రదర్స్ ను విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదు

**- కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర సాధనలో తన మంత్రి పదవిని సైతం వదులుకొని నిరాహార దీక్ష చేపట్టిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ విమర్శించే స్థాయి జగదీష్ రెడ్డికి లేదని కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ అన్నారు. పది సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క సీటు కూడా గెలిపించుకోలేని అసమర్థ మంత్రి జగదీష్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ దగ్గర నీవు ఏమి చేసేవాడివో మీ సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారు. 10, సంవత్సరాలు మంత్రిగా ఉండి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీవల్ల ఒరిగిందేమీ లేదని నీవల్లనే చాలామంది ఓడిపోయామని మీ పార్టీ తాజా మాజీ ఎమ్మెల్యే లంతా బాహాటంగానే విమర్శిస్తున్నారు. విద్యుత్ శాఖ మంత్రిగా యాదాద్రి పవర్ ప్లాంట్ లో జరిగిన అవినీతిపై అతి త్వరలో జైలుకు వెళ్ళబోవాల్సి వస్తుందని జగదీష్ రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ పై రాద్ధాంతం చేస్తున్నారు. మానవత్వానికి మంచి పేరు అయినా మా కోమటిరెడ్డి బ్రదర్స్ పై మరోసారి మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలమంతా నీకు సరైన బుద్ధి చెబుతామని ఇదే నీకు చివరి హెచ్చరిక అని అన్నారు.

# కారు గుర్తుకే ఓటేద్దాం బీఆర్ఎస్ పార్టీ నే గెలిపిద్దాం

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గారి గెలుపు కొరకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎం స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ బలపరచిన అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని రానున్న చేవెళ్ళ పార్లమెంట్ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తాండ సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలలో పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం



చేయడం జరిగింది అని, రానున్న పార్లమెంట్ ఎన్నికలలో పూర్తి స్థాయి మద్దతు కాసాని జ్ఞానేశ్వర్ కి వుండాలని అని, వారికి అన్ని విధాలుగా అండగా ఉండి అఖండ మెజారిటీతో గెలిపించుకోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ కి కానుకగా ఇద్దాం అని ముక్త కంఠంతో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మోహన్ ముదిరాజ్ బి. ఎస్ ఎన్. కిరణ్, ఖాజా , మహేందర్ ముదిరాజ్, చంద్రిక ప్రసాద్ మరియు కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు ,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల కోసమే నా తపన....

**పేదల అభివృద్ధి నా లక్ష్యం....**

**బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్....**

**జనగామ, అక్షత ప్రతినిధి:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అట్టడుగు వర్గాల అభివృద్దే నా ధ్యేయమని బిజెపి భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్, లింగంపల్లి, కొన్ని, బచ్చన్నపేట, కట్కూరు, కేసిరెడ్డిపల్లి, గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో పద్మశాలిల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడుతూ. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేస్తున్నవి కల్లబొల్లి మాటలని అభివృద్ధి అంటే శాంపిల్స్ కాదని ఎద్దేవ చేశారు. అదే నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో శాశ్వత అభివృద్ధి పనులు ఉంటాయని పద్మశాలిలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే హ్యాండ్లూమ్ డే గా ప్రకటించిన ఘనత మోడీదే అన్నారు... ఇప్పటికి కూడా పద్మశాలి కుటుంబాలకు 90% సబ్సిడీ మీద రుణాలు ఉన్నాయన్నారు. ఎన్నో దేశాలకు భారతదేశ సంస్కృతి మరియు చేనేత గురించి వివరించి పద్మశాలిల అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి మోడీనని అన్నారు. నేను బిఆర్ఎస్ ఎంపీ ని అయినా నరేంద్ర మోడీ ప్రధానిగా ఉన్నప్పుడు ఎయిమ్స్ హాస్పిటల్ ని. జనగామలో మాత శిశు ఆసుపత్రిని. ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. బీసీ బిడ్డనైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకి పంపితే బీసీ సమస్యల మీద. పద్మశాలి సమస్యల మీద కొట్లాడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బీజాడి బీరప్ప, జనగామ ఇన్చార్జి లింగాల హరికృష్ణ గౌడ్, సిద్దిపేట జిల్లా బిజెపి మహిళా నాయకురాలు తోకల ఉమారాణి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు చిముల నరేందర్ రెడ్డి, మచ్చ నరేందర్, దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్.సద్ది సోమిరెడ్డి, జయరాజు యాదవ్, పద్మశాలి రాష్ట్ర నాయకులు కర్నాది ధనుంజయ, బీజేవైఎం నాయకులు మైపాల్, గణపురం ఆనంద్, బేతి కృష్ణమూర్తి, వేముల మురళి, గుండా కేశవులు, రా పెల్లి వెంకటేష్, మంగళంపల్లి కృష్ణమూర్తి, బంగారు మహేష్, కొత్త శీను, కక్కర్ల చంద్రం,



# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**



మండలంలోని సూర్య తండ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునవత్ వంషా నాయక్ కుమారునీ వివాహ%శీ% నేల్లికుదురు మండలం రంతి రామ్ తండా లో జరుగగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులు మునవత్ వెంకన్న - యమునలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డీ పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ క్రిష్ణమాచార్యులు కుంట రమేష్ మండల నాయకులు ఈరెడ్డీ నరసింహ రెడ్డీ, ఏసీ రెడ్డీ శ్రీనివాస్ రెడ్డీ, సమ్మయ్య, మునవత్ రవి, భాస్కర్, కళ్యాణ్, రామవత్ శ్రీనివాస్, కిరణ్, రమేష్ మునావత్ మాంజ నాయక్, మునవత్ శ్రీనివాస్,రఘు తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి దామోదర్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన మహిళలు

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శనివారంసూర్యాపేట పట్టణంలోని 27 వ వార్డు తాళ్లగడ్డ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ గుడి వద్ద జరిగిన కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం లో సీనియర్ టిపిసిసి ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సమక్షంలో వార్డు కు చెందిన సీనియర్ నాయకులు, మాజి కౌన్సిలర్ బైరు దుర్గయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బైరు దుర్గయ్యకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామిని అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామి ఆరు గ్యారంటీ లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500/- గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు గ్రహ అవసరాలకు ఉచిత విద్యత్ ను ఇప్పటికే అమలు చేసినట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన ప్రతి మాట చేస్తుందని, పార్లమెంటు ఎన్నికల తరువాత ప్రతి హామిని అమలు చేస్తామని అన్నారు. మేనెల 13 వ తేదిన జరిగే పార్లమెంటు ఎన్నికలలో ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. గతంలో తాను ముత్యాలమ్మ తల్లికి బోనం ఎత్తానని, వచ్చే సంవత్సరం కూడ బోనం ఎత్తి ప్రజలకు మంచి చేయాలని ముత్యాలమ్మ తల్లి ని వేడుకుంటానని అన్నారు. గతంలో బైరు దర్గయ్య ను ఈ వార్డు నుండి పోటికి నిలబెడితే ప్రజలు గెలిపించారని అన్నారు. బైరు దుర్గయ్య తెల్లవారేసరికి తన ఇంటికి వచ్చే వారని, అజాత శత్రువని, ఎటువంటి కల్లాకపటం లేని నాయకుడని అభినందనలు తెలిపారు. సూర్యాపేట పట్టణంలోని ప్రతి వార్డు పార్టీ కార్యాలయాలు పెడతామని, ప్రతి 15 రోజులకు ఒకసారి ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మరియు తాను ప్రతి వార్డుకు వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని అన్నారు. గత పదేళ్ళ బిఆర్ ఎస్ పార్టీ పాలనలో ప్రజల సమస్యలు పట్టించుకున్న నాథుడే లేడని అన్నారు. గత ఎన్నికలలో సాంకేతికంగా ఓడినప్పటికి నైతిక విజయం తనదే అన్నారు. సూర్యాపేట లోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి నిత్యం వందలాది మంది ప్రజలు వచ్చి తమ సమస్యలు చెబుతున్నారని, సంబంధిత అధికారులకు ఫోన్ చేసి వారి సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఇంఛార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని సూర్యాపేట కు తీసుకుని వచ్చి నియోజకవర్గం అభివృద్ధి పై సమీక్ష జరిపి నిధులు మంజూరు చేపిస్తానని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్ లు శిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, రాపర్తి శ్రీనివాస్, అనంతుల యాదగిరి, కొండపల్లి దిలీప్ రెడ్డి, శనగాని రాంబాబు గౌడ్, అబ్దుల్ రహీం, రెబల్ శ్రీను, ఆలేటి మాణిక్యం, శబరినాథ్, చిలుముల సునీల్ రెడ్డి, కోడి సైదులు, అలుగుబెల్లి జగన్మోహన్ రెడ్డి, రాచకొండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేయాలి

**కొదారి వెంకటేష్. బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు**



**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ప్రక్షాళన చేసి, విద్యార్థులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. రాజాపేట మండలం చల్లూరు గ్రామంలో శని వారం గర్భిణీ కి అందించిన ఆహారంలో ఈగలు పడి చనిపోయి ఉండడం, అంగన్వాడీ కార్యకర్తల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత నెలలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీసీ కేమెరాలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ కార్యకర్తలకు బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేయాలని సూచించారని వెంకటేష్ గుర్తు చేశారు. అధికారులు వెంటనే ముఖ్యమంత్రి సూచనలు అమలు చేసి, పసి పిల్లలకు, తల్లులకు, గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు.


# నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నరాల సత్యనారాయణ

**-జాతీయ అధ్యక్షులు ప్రవేట్ జూనియర్ లెక్చరర్స్ యూనియన్**

**-టీఆర్ యస్ (డిసి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు**

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు నరాల సత్యనా రాయణ ప్రకటించారు.ప్రైవేటు నిరుద్యోగులు లక్షల సంఖ్యలో తెలంగాణలో పేరుకుపోయి నేపథ్యంలో తెలంగాణ గొంతుకునై ప్రవేటు నిరుద్యోగుల పట్ల పోరాటం చేస్తానని నరాల సత్యనారాయణ తెలియజేశారు.( పభుత్వాలు మారిన వ్యవస్థలు మారిన ప్రైవేటు ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయమైన పరిస్థితిలో ఉన్నదని నరాల సత్యనారాయణ అన్నారు.రెక్కాడితే గాని డొక్కాడని పేదవాళ్లు లక్షల సంఖ్యలో డిగ్రీ పీజీ చదువుకుని ఉద్యోగాలు లేక కూలీ పనులకు వెళ్తున్న ఎడారి తెలంగాణను చూసి నవ్వాల్సి వస్తుందని ఇటువంటి పరిస్థితి ఏ రాష్ట్రంలో లేదన్నారు. నిరుద్యోగుల పట్ల నిజాయితీగా పోరాటం చేస్తానని నిరుద్యోగులైన అక్క చెల్లెలు అన్నా తమ్ముడు ఉద్యోగాల కోసం ఎదురుచూసి ఎదురుచూసి 10 సంవత్సరాలు దాటిపోయినదని వారి పక్షాన నిజాయితీగా పోరాడే నిస్వార్థ నాయకుడిగా ఉంటానని నరాల సత్యనారాయణ తెలిపారు.



# గ్రామ గ్రామన కాంగ్రెస్ కమిటీల నియమకం

## మండల అధ్యక్షులు మీసం మహేందర్

**చిన్నకోడూరు ఏప్రిల్ 27, అక్షిత న్యూస్ :**





మండల పరిధిలోనీ అనంత సాగర్, చెర్లఅంకిరెడ్డిపల్లి, ఇబ్రహీంనగర్ గ్రామాలలో మండల అధ్యక్షులు మీసం మహేందర్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీలు వేయడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ పాల్గొని గ్రామ కమిటీ ఎన్నిక ప్రక్రియ చేపట్టడం జరిగింది ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలు మరియు ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లి గ్రామ స్థాయిలో పార్టీ నీ బలోపేతం చేయాలనీ అదేవిధంగా పోలింగ్ బూత్ ఎలాంటి అవకతవకలు, దొంగ ఓట్లు వేయకుండా బూతు కమిటీ మెంబెర్స్ గా ఎన్నికైన ప్రతి కార్యకర్త చిత్తశుద్ధితో పని చేయాలనీ పిలుపునిచ్చారు, ఈ సందర్బంగా ఆయా గ్రామల అధ్యక్షులు గా ఎన్నికైన వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్బంగా ఎన్నికైన వారీ లో చెర్లంకిరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు దుగ్యని వెంకటయ్య, ఉప అధ్యక్షులు సింగిరాల రాజు, ప్రధాన కార్యదర్శి గాలి పెళ్ళి నర్సయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా గాలిపెల్లి ఆనంద్, ఉప అధ్యక్షులు గా చింతల చిన్న రాజు, ప్రధాన కార్యదర్శి వర్కోల్ మహేష్. అనంతసాగర్ గ్రామ అధ్యక్షులు గా మెట్ల అజయ్, ఉప అధ్యక్షులు సంపత్, ప్రధాన కార్యదర్శి గా నర్సయ్య, యూత్ అధ్యక్షులు గా మెట్ల సాయి కిరణ్, ఉప అధ్యక్షులు గా మోడీ విగ్నేష్, ప్రధాన కార్యదర్శి కాటపాక విగ్నేష్. ఇబ్రహీంనగర్ గ్రామ అధ్యక్షులు గా మందపల్లి సంపత్, ఉప అధ్యక్షులు చంద్ పాషా,ప్రధాన కార్యదర్శి మందపల్లి రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గా కర్రోళ్ల నవీన్, ఉప అధ్యక్షులు సయ్యద్ ఆలీ, ప్రధాన కార్యదర్శి మందపల్లి రాకేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నముండ్ల వినోద్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బత్తిని గణేష్, చింతల రాజు ఎం ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి గుంజే రాజేందర్ సీనియర్ నాయకులు పొన్నాల రాజేష్, కూన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు....

# ఎంపి ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా.

## ఇతరుల గురంచి అనుచిత పోస్టింగ్ లు పెడితే చర్యలు. మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పర్యవేక్షణ.

## రాహుల్ హెగ్డే , ఎస్పి సూర్యాపేట.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళిని జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది, సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీసు శాఖ అధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్ లు ఏర్పాటు చేసి ఎక్స్ పర్యవేక్షణ చేస్తున్నాము అని అన్నారు. ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి సోషల్ మీడియా సైస్ట్ వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాక్యాలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎలక్ట్రానిక్ డివైజ్ లు సీజ్ చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అడగడుగున మోసయి-జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర తొలి దశ ఉద్యమం నుండి మొదలుకుంటే నేటి వరకు కాంగ్రెస్ పార్టీ హాయంలో తెలంగాణకు అడుగడుగునా మోసమే జరిగిందని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఎగురవేసినా అనంతరం జరిగిన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణను ఆంధ్రలో కలిపి మొదటి మోసానికి తెరలేపింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనని గుర్తు చేశారు. పెద్దమనుషుల ఒప్పందం, ఫజల్ అలీ కమిషన్ సిఫారసు, 610 జీవోలను అమలు చేయకుండా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాలు మడపత్తిపని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కెసిఆర్ ఉద్యమాన్ని నీరుకార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు పన్నిందని ఉద్యమ పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఛదించి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పదేళ్లలో అన్ని రంగాలలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెట్టారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాల హామీలతో మోసపోయిన ప్రజలు నాలుగు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ మోసాలను తిరిగి గుర్తించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, జడ్పిటిసి జంగమ్మ, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గరాములు, కిషన్ గౌడ్, రమేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, ఆల్వాల్ వెంకట్ రెడ్డి, పాశం దామోదర్, కళ్యాణ్ నాయక్, శీనన్న నాయకులు జక్కా రామ్ రెడ్డి, ఆకుల యాదగిరి, పోరెడ్డి నరసింహారెడ్డి, కందాడ లక్ష్మారెడ్డి, బూడిద రాంరెడ్డి, కోట వెంకటరెడ్డి, గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుస్సు పుల్లారెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


# పోలింగ్ శాతం పెంచడానికి కృషి చేయండి

**వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి**









**వరంగల్, అక్షిత బ్యూరో:**

మెప్మా సిబ్బంది పోలింగ్ శాతం పెంచడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపద్యం లో 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గపరిధి 106%-%వరంగల్ (తూర్పు) నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ %ఆ% ఏలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా శనివారం కాకతీయ మెడికల్ కళాశాల (కే ఎం సి )సెమినార్ హాల్లో (రిసోర్స్ పర్సన్) ఆర్ పి లకు అవగాహన కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ తో కలిసి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఓటర్లలో చైతన్యం తేవడానికి కళాజాత బృందాల సహకారం తో ఆట పాటలు రంగోలి పోటీలు, మెహందీ, మొగ్గల పోటీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృతం గా ప్రచారం నిర్వహిస్తున్నామని, వీటి అంతిమ ఉద్దేశం పోలింగ్ శాతం పెరగడం కోసమేనని, ఆర్ పి లకు క్షేత్రస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు ఉంటాయని, ఓటరు స్లిప్పులు అందజేసే ప్రక్రియ లో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించి వారిని పోలింగ్ కార్యక్రమం లో భాగస్వాములను చేయాలని అన్నారు. బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో మెప్మా సిబ్బంది ప్రధానంగా ఆర్ పి లు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎలక్షన్ కోడ్) ను ఉల్లంఘించడానికి వీలు లేదని వివిధ రాజకీయ పార్టీలు నిర్వహించే ఎన్నికల ర్యాలీలలో సమావేశాలు పాల్గొనడానికి అనుమతి లేదని,ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భం గా ఆర్ పి లతో పాటు సమావేశం లో పాల్గొన్న అధికారులు సిబ్బంది చేత ఎన్నికల ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు. అంతకు ముందు సెమినార్ హాల్ నుండి మెడికల్ కళాశాల ప్రధాన ద్వార కాకతీయ కళా తోరణం వరకు ఎన్నికల అవగాహన ర్యాలీ జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పిడబ్ల్యుడి జిల్లా నోడల్ అధికారి సత్యవాణి, మెప్మా పిడి బద్రు నాయక్, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ స్వీప్ నోడల్ అధికారి కోలా రాజేష్ కుమార్, డిప్యూటీ కమిషనర్ రవీందర్, తహసిల్దార్ లు ఇక్బాల్, నాగేశ్వరరావు టి ఎం సి రమేష్, మెప్మా సీఈవోలు తదితరులు పాల్గొన్నారు.

# మధు యాష్కి గౌడ్ సమక్షంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి**

టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సమక్షంలో చైతన్యపురి డివిజన్ నుంచి భారీ సంఖ్యలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్దుల వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో చేరికల కార్యక్రమం జరగగా మధు యాష్కి గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ దేశంలోని ప్రతి మహిళ కు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందించాలనేది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రధాన అంశమని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రాహుల్ గాంధీ ఆ పథకాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచారు అన్నారు. కార్మికులు, కర్షకులు, రైతులు, యువతకు న్యాయం చేయాలని లక్ష్యంతో ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి ని చేయాలని, ఎందుకు తెలంగాణ నుంచి కనీసం 15 స్థానాల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని తప్పక తిరిగి కైవసం చేసుకోవాలని, పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటై వస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి , టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి , ముద్దగోని రామ్మోహన్ గౌడ్ , ఎస్వీ కృష్ణ ప్రసాద్గారు , టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల





శ్రీనివాస్ గుప్తా , టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి...




**జనగామ, అక్షిత ప్రతినిధి:**

లోక్ సభ ఎన్నికల నిర్వహణలో భాగంగా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వరంగల్-15 (ఎస్సీ) పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సూచించారు.శనివారం నాడు, పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జనగామ అసెంబ్లీ సెగ్మెంట్ ను జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, కంట్రోల్ రూమ్, 1950 కాల్ సెంటర్ నిర్వహణ పనితీరును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, ఉప రిటర్నింగ్ అధికారి (భువనగిరి), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ లతో కలిసి జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ పరిశీలించారు.ఈ సందర్భంగా మీడియా సెంటర్ ను సందర్శించి, మీడియా మానిటరింగ్ సర్టిఫికెట్ కమిటీ ( ఎం సి ఎం సి) కి సంబంధించిన పెయిడ్ న్యూస్ వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సోషల్ మీడియా ద్వారా వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. పత్రికల్లో వస్తున్న వార్తలను, టీవీల్లో వస్తున్న వార్తలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.అనంతరం కంట్రోల్ రూమ్ ను సందర్శించి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ( ఎఫ్ ఎస్ టి), వీడియో సర్వేలెన్స్ టీం ( వి ఎస్ టి), స్టాటిక్ సర్వేలెన్స్ టీం ( ఎస్ ఎస్ టి)ల పనితీరును సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించారు. సీ-విజిల్ కు సంబంధించిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. 1950 కాల్ సెంటర్ ను సందర్శించి, రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ మేరకు నమోదైన కాల్స్ అన్నింటినీ పర్యవేక్షించి, వచ్చే ప్రతి కాల్ కు తక్షణం స్పందించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని సిబ్బందిని ఆదేశించారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల వారీగా చెక్ పోస్టులు (3) ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు, అదే విధంగా వీడియో సర్వేలెన్స్ టీమ్ లు జీపీఎస్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ కు ఎన్నికల అధికారి, కలెక్టర్ వివరించారు.ఈ పరిశీలనలో డిపిఆర్ఓ శ్రీనివాసరావు, ఈడీఎం దుర్గారావు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

## -కాంగ్రెస్ పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల

## -పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని, పీసీసీ పరిశీలకులు



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు.అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీజేపీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు.పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు.కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్ కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్ పీసీసీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి మద్ది శ్రీనివాసరెడ్డి రామ సహాయం నరేష్ రెడ్డి మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య నల్లమల వెంకటేశ్వర రావు జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు సీపీఐ నాయకులు దండి సురేష్ మహ్మద్ మౌలానా సలాం జానీ మియా సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్ విక్రమ్ జబ్బార్ నవీన్ రెడ్డి అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు వసతులు కల్పించాలి..నిమ్మల నవీన్ రెడ్డి

**అక్షిత న్యూస్ మాడుగుల పల్లి:**



ఎండలు మండిపోతున్న నేపథ్యంలో ఉపాధి పనులు చేస్తున్న చోట కనీస మౌలిక వసతుల కల్పించాలని అధికారాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి కోరడమైనది , మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో కూలీలు ఉపాధి పనులకు వెళుతూ ఉన్నారు, అయితే పనిచేసే చోట ఎండలు ఎక్కువగా ఉన్నాయి ఆ ఎండవేడికి తట్టుకోవడానికి కనీసం నీడ సౌకర్యం( టెంట్లు )కూడా కల్పించలేదు, కూలీల సౌకర్యార్థం నీడ,మంచినీరు, మజ్జిగ, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి, కూలీల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి పనులు చేసే చోట కూలీలకు కనీసం వసతులు కల్పించాలి.

# ముఖ్య మంత్రి ని కలిసిన రాష్ట్ర కురుమ సంఘం నాయకులు

**కురుమల ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**

**సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**రంగారెడ్డి అక్షిత ప్రతినిధి:**



కాంగ్రెస్ పార్టీ కి మొదటి పీసీసీ అధ్యక్షులుగా అలాగే గాంధీ భవన నిర్మాణానికి పాటుపడిన శ్రీ..కొల్లూరి మల్లప్ప కురుమ చిత్ర పటాన్ని గాంధీ భవన్ లో ఏర్పాటు చేయాలనీ శనివారం టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ కురుమ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త కురుమ శివకుమార్ మాట్లాడుతూ కొల్లూరు మల్లప్ప కురుమ చిత్రపటాన్ని గాంధీ భవన్ లో ఏర్పాటు చేయాలనీ వారు కోరగా రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారన్నారు. అలాగే ఈ నెల 29వ తేదీన జరిగే కురుమ ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని వారిని కోరారు. దీనికి సంబంధించిన వాల్ పోస్టర్ ని ముఖ్య మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తదుపరి గొంగడి, శాలువతో రేవంత్ రెడ్డిని సన్మానించడం జరిగింది .ఈ కార్యక్రమంలో కురుమ యువజన సంఘం అధ్యక్షులు తూకుంట అరుణ్ కుమార్,మేడ్చల్ జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పర్వతాలు, నాయవాది గొరిగే మల్లేష్, ఓయూ విద్యార్థి నాయకులు కొంగల్ల పాండు, ఎరుకలి రవి పాల్గొన్నారు.

# 94 లీటర్ల మద్యం పట్టివేత...

**సంగునూరు, అక్షిత ప్రతినిధి:**

శనివారము నాడు ఉదయము 3 గంటల సమయంలో వెహికల్ చెకింగ్ లో భాగంగా ముంద్రాయి బస్టాండ్ వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా డి సి ఎం నంబర్ టి యాస్ 36 టి 6861 లో దాని డ్రైవర్ కుమార్ 144(12 క్యాటన్స్) బీర్లను అక్రమంగా సంగారెడ్డి నుండి హుస్నాబాద్ కు తరలిస్తుండగా పట్టుకొని రాజ్ గోపాల్ పేట పీఎస్ కు తీసుకువచ్చి కేసు నమోదు చేశారు.మొత్తం 93.6 లీటర్లు విలువ రూ. 23,400 ఉంటుంది అని రాజ్ గోపాల్ పేట ఎస్సై తెలిపారు.

# బీజేపీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం ..ఇటుకల జాన్ రెడ్డి

అక్షిత న్యూస్ మాడుగులపల్లి :

మండలంలోని దాచారం గ్రామంలో 243 వ బూత్ లో మండల కోఆర్డినేటర్ ఇటికాల జాన్ రెడ్డి ఆద్వర్యంలో బిజెపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడోసారి నరేంద్ర మోదీ ని ప్రధాన మంత్రిని చేయాలని నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి నల్గొండ ఎంపీ గా గెలిపించి నల్లగొండ గడ్డపై కాషాయం జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దాచారం బూత్ అధ్యక్షులు నల్లబోతు సైదులు, ఆవుల చంటి ,ప్రసాద్ ,వెంకన్న, రామ్ రెడ్డి, మల్లేష్ ,వెంకట్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షోను విజయవంతం చేయండి

## టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్



**వనస్థలిపురం, అక్షిత ప్రతినిధి**

వనస్థలిపురంలో ఆదివారం సాయంత్రం జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో ను విజయవంతం చేయాలని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. వనసపురం సుష్మా నుంచి రైతు బజార్ వరకు జరగనున్న రోడ్ షో, కార్నర్ మీటింగ్ జరగనున్న రైతు బజార్ చౌరస్తాను పార్టీ నేతలతో కలిసి మధుయాష్కి గౌడ్ శనివారం పరిశీలించారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ మల్కాజ్గిరి లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టి అతన్ని కెసిఆర్ బలి చేశాడని పేర్కొన్నారు. మల్కాజ్గిరి లో ఈటల రాజేందర్ గెలుస్తాడంటూ స్వయంగా టిఆర్ఎస్ ఎమ్మెల్యే,మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి పేర్కొనడం. బిజెపి- బీఆర్ఎస్ ల తెరచాటు ఒప్పందానికి నిదర్శనం అన్నారు. పదేళ్ల దుర్మార్గ పాలనను అంతమొందించిన ప్రజలు.. రేపు జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణలో 15 సీట్లు పక్కా సాధిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎల్బీ నగర్లో జీవో 118 ద్వారా ప్రజలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మోసం చేశారని, రెగ్యులరైజేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూసీ పరివాహక ప్రాంతాన్ని సుందరీకరణ చేసి కాలుష్యాన్ని నివారించాలన్న లక్ష్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఐదు న్యాయ గ్యారంటీలతో దేశంలో అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ పనిచేస్తుందని, కాంగ్రెస్కు ఓటు వేసి గెలిపించా లని ప్రజలను కోరారు. ఆదివారం సాయంత్రం జరిగే సీఎం రేవంత్ రెడ్డి రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మధుయాష్కి గౌడ్ పిలుపునిచ్చారు. రోడ్ షోకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో. రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , టీపీసీసీ ప్రతినిధి జక్కడి ప్రభాకర్ రెడ్డి , నాయకులుముద్దగోని రామ్మోహన్ గౌడ్ , టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డి , టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్ , డివిజన్ అధ్యక్షులు కుట్ల నరసింహా యాదవ్ గారు, మకుటం సదాశివుడు, లింగాల కిషోర్ గౌడ్ , రజిని రావు, రాజేశ్వరి, విద్యా రెడ్డి, నకిరకంటి శ్రీనివాస్, చెరుకు భవాని, బత్తుల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్ లో బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల ఇంటింటి ప్రచారం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

చేవెళ్ళలోకసభ సెగ్మెంట్ అయిన శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ మధురా నగర్ మరియు ప్రశాంత్ హిల్స్ కాలనీలలో గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు కొరకు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ వాణి ని పార్లమెంట్ లో వినిపించాలి అంటే కాసాని జ్ఞానేశ్వర్ ను గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయండి అని ఓటర్లను అభ్యర్థి%శీ%చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్లు ఏరియా కమిటీ మెంబర్లు బూత్ ఇంచార్జిలు బూత్ కమిటీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకి ఆకర్షితులై భారీగా చేరికలు

**, శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

చందానగర్ డివిజన్ మాజీ కౌన్సిలర్, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సునీత ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పటేల్ రమేష్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఎం. బి. సి చైర్మన్ జరిపేటి జైపాల్ ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి 300 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆలీ, యువజన కాంగ్రెస్ శేరిలింగంపల్లి అధ్యక్షులు సౌందర్య రాజన్, సోషల్ మీడియా కన్వీనర్ కవిరాజ్ తలారి, శేఖర్ రెడ్డి, తిలక్, హరికిషన్, అనిత, పార్వతి, సంగీత, కవిత, తన్వీర్ బేగం, ఉన్నావర్ బేగం భారతి శ్రీలత ఆసియా రఫియా సబితా స్వప్న తదితరులు పాల్గొన్నారు.

